నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కర్నూలు | నంద్యాల

మంగళవారం | 30 ఏప్రిల్ 2024 | పేజీలు 16

# డోన్‌లో జనసంద్రం

- వైకాపా పాలనను అంతమొందించేందుకు సిద్ధంగా ఉండాలి
- పిట్టకథల మంత్రిని డోన్ నుండి వెలేయాలి..
- ఢిల్లీలో అప్పుల కోసం చక్కర్లు కొట్టడానికి సమయం వృధా..
- నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండదు.. ఢిల్లీలోనే మకాం..
- రాక్షస పాలనను తరిమేద్దాం..
- నీతి,నిజాయితీ గల వ్యక్తి కోట్ల
- డోన్‌లో కోట్లను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపు
- బీసీలకు అండగా ఉంటా..వారి అభ్యున్నతికి ప్రత్యేకమైన జీవోలు విడుదల చేస్తా..
- అధికారంలోకి రాగానే నిరుద్యోగ ఉపాధి అవకాశాలు
- వృద్ధులకు ,దివ్యాంగులకు రెట్టింపు పింఛన్లు
- జలదుర్గం గ్రామ పంచాయతీని మండల కేంద్రంగా చేస్తాం
- తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు



ఎంపి అభ్యర్థి శబరి,డోన్ ఎమ్మెల్యే కోట్లను గెలిపించాలని కోరుతున్న చంద్రబాబు

**డోన్, మేజర్‌న్యూస్‌:** డోన్ పట్టణంలోని మహాత్మగాంధీ సర్కిల్ నందు సోమవారం నిర్వహించిన ప్రజాగళం భారీ బహిరంగ సభలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన

మిగతా 2లో

# ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ..
# ఇక ప్రచార యుద్ధం

- రెండు పార్లమెంట్ స్థానాల్లో బరిలో 50 మంది
- 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 229 మంది అభ్యర్థులు
- అత్యధికంగా బనగానపల్లె, నంద్యాలలో 28 మంది అభ్యర్థులు
- అత్యల్పంగా మంత్రాలయంలో కేవలం 8 మంది
- రెండు రోజులుగా జిల్లాలో పర్యటించిన చంద్రబాబునాయుడు

నామినేషన్ల ఘట్టం ముగిసింది. ఈ నెల 18వ తేదీన నామినేషన్ల దాఖలు ప్రారంభం కాగా, సోమవారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిపోయింది. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం కర్నూలు, నంద్యాల పార్లమెంట్ స్థానాల్లో 50 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. నంద్యాల పార్లమెంట్ బరిలో 31 మంది, కర్నూలు పార్లమెంట్ బరిలో 19 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు. ఇక, ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 229 మంది అభ్యర్థులు బరిలో మిగిలారు. ఇందులో బనగానపల్లె, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గాల్లో అత్యధికంగా 28 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, మంత్రాలయంలో కేవలం 8 మంది బరిలో ఉన్నారు. మే 13వ తేదీన పోలింగ్ జరగనుండా, జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది.

ఉమ్మడి కర్నూలు జిల్లాలోని అన్ని స్థానాల్లోనూ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ, తెలుగుదేశం పార్టీల మధ్య పోరు జరగబోతోందన్నది స్పష్టమవుతోంది. కర్నూలు పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా యాదవ సామాజిక వర్గానికి చెందిన పిజి. రాంపుల్లయ్యయాదవ్ బరిలో ఉండగా, నంద్యాల పార్లమెంట్ పరిధిలో జంగిటి లక్ష్మీనరసింహయాదవ్ బరిలో ఉన్నారు. కర్నూలు పార్లమెంట్ స్థానానికి తెదేపా అభ్యర్థిగా బస్తిపాటి నాగరాజు, వైకాపా అభ్యర్థిగా కర్నూలు నగర మేయర్ బివై రామయ్య బరిలో ఉండగా, నంద్యాల పార్లమెంట్ పరిధిలో తెదేపా అభ్యర్థిగా బైరెడ్డి శబరి, వైకాపా అభ్యర్థిగా పోచా బ్రహ్మానందరెడ్డి బరిలో ఉన్నారు.

కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో

కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో తెదేపా అభ్యర్థిగా టి.జి.భరత్, వైకాపా అభ్యర్థిగా ఇంతియాజ్ బాషా రంగంలో ఉన్నారు. వీరిద్దరి మధ్యే పోటీ జరగబోతోంది. ఇక్కడి నుండి 19 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, ఇందులో 8 మంది స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్నారు. మంత్రాలయంలో తెదేపా అభ్యర్థిగా రాఘువేంద్రరెడ్డి, వైకాపా అభ్యర్థిగా బాలనాగిరెడ్డి మధ్య పోటీ జరగబోతోంది. ఇక్కడ మొత్తం 8 మంది అభ్యర్థులు బరిలో ఉండగా,

మిగతా 2లో

### కోడుమూరు నియోజకవర్గం





### ఆదోని నియోజకవర్గం





### ఎమ్మిగనూరు నియోజకవర్గం




### కర్నూలు నియోజకవర్గం




### మంత్రాలయం నియోజకవర్గం




### ఆలూరు నియోజకవర్గం




### పత్తికొండ నియోజకవర్గం




### నందికొట్కూరు నియోజకవర్గం





### నంద్యాల నియోజకవర్గం





### పాణ్యం నియోజకవర్గం





### డోన్ నియోజకవర్గం




### బనగానపల్లె నియోజకవర్గం




### ఆళ్లగడ్డ నియోజకవర్గం




### శ్రీశైలం నియోజకవర్గం




### కర్నూలు పార్లమెంటు అభ్యర్థులు





### నంద్యాల పార్లమెంటు అభ్యర్థులు





సూర్య

మంగళవారం | 30 ఏప్రిల్ 2024

# డోన్‌లో జనసంద్రం

(మొదటి పేజి తరువాయి)





కొనసాగుతుందని, విధ్వంసానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందని ధ్వజమెత్తారు. నీటి ప్రాజెక్టులు ఎక్కడిక్కడ నిలిచిపోయాయని, సాగునీటి ప్రాజెక్ట్‌లకు రూపాయి కూడా వెచ్చించలేదని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. నియోజకవర్గంలో బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రజలకు అందుబాటులో లేకుండా ఢిల్లీలో అప్పుల కోసం భిక్షం ఎత్తుకుంటూ తిరుగుతున్నాడని ఆరోపించారు. నియోజకవర్గంలో మైనింగ్‌వ్యాపారులపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, టిడిపి అధికారంలోకి వస్తే మైనింగ్ వ్యాపారులకు అండగా నిలుస్తామన్నారు. అధికారం ఉందికదా అని పేద ప్రజలను వైకాపా ముఠా దోచుకుంటున్నారని మండిపడ్డారు. గడిచిన ఐదు సంవత్సరాలలో బుగ్గన వర్గానికి చెందిన కొందరు అక్రమాలకు పాల్పడి గ్రావెల్ మట్టి, ఇసుక దోపిడి చేసి భారీగా దోచుకున్నారన్నారు. ఇకమీదట బుగ్గన ఆటలు నియోజకవర్గంలో సాగవని, ఇంటికి వెళ్ళే రోజులు దగ్గర్లో ఉన్నాయని, టిడిపి బీసిల పార్టీ అని, బీసిలను ఎప్పుడు కూడామరచిపోమని,రాష్ట్రంలో జయహో బీసి కార్యక్రమాలను ఏర్పాటు చేసి బీసిలకు అండగా నిలిచిన పార్టీ టిడిపినేనన్నారు. టిడిపి అధికారంలోకివచ్చిన వెంటనే వృద్దులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు జూన్ మొదటివారంలోనే అందిస్తామన్నారు. నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధి అవకాశాలు కల్పించి వారికి బాసటగా నిలుస్తామన్నారు.ప్రతి ఏడాది నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనదేనన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ప్రతి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా, 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి మహిళకు నెలనెల కూ.1500లు, అన్నదాతలకు ఏడాదికి రూ.20వేలు, ఇంటిలో చదువుకునే పిల్లలు ఎంతమండి ఉంటే ప్రతి ఏడాది రూ.15వేలు అలాగే రాయలసీమలో నీటి ప్రాజెక్టలను పూర్తి చేసే బాధ్యత కూడా తనదేనన్నారు. హంద్రినీవా ద్వారా డోన్ నియోజకవర్గ ప్రజలకు సాగునీరు అందించి రైతులను ఆదుకుంటానన్నారు. నియోజకవర్గంలోని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణాలు చేపడుతామన్నారు. డోన్ నియోజకవర్గ కూటమి అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డిని, ఎంపి అభ్యర్థి బైరెడ్డి శబరిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు.

**ధర్మారం మన్నె సుబ్బారెడ్డి బాధ్యత నాది..కోట్ల గెలుపు బాధ్యత మీది :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి పూర్తి బాధ్యత తనదేనని, కోట్లను గెలిపించుకునే బాధ్యత నియోజకవర్గ ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, రాష్ట్ర కార్యదర్శులు వై.నాగేశ్వరరావుయాదవ్, వలసల రామకృష్ణ, కోత్రికే వెంకట ఫణిరాజ్, సీనియర్ నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, మాజీ ఎంపిపి శేషఫణిగౌడ్, కమలాపురం సర్పంచ్ రేగటి అర్జున్‌రెడ్డి, యువనేతలు కోట్ల నివేదితరెడ్డి, కోట్ల రాఘవేంద్రరెడ్డి, టీడీపీ యువ నాయకులు ధర్మారం మన్నె గౌతమ్‌రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ టిఈ.కేషన్నగౌడ్, ప్యాపిలి మాజీ ఎంపిపి తొప్పెల శ్రీనివాసులు, వైస్ చైర్మన్ కోత్రికే హరికిషన్, ఓబులాపురం శేషిరెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి విజయభట్టు, జనసేన నియోజకవర్గ అధ్యక్షులు ఆలా మోహన్‌రెడ్డి, న్యాయవాది భాస్కర్‌నాయుడు, టిడిపి, బీజేపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కర్నూలు పార్లమెంట్ స్థానానికి పోటీలో ఉండే అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు

**కర్నూలు పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి డా. జి.సృజన**

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి పోటీలో ఉండే రిజిస్టర్డ్, ఇండిపెండెంట్ అభ్యర్థులకు గుర్తులు కేటాయించడం జరిగిందని కర్నూలు పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ డా జి.సృజన పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో కర్నూలు పార్లమెంట్ స్థానానికి పోటీ చేయనున్న అభ్యర్థులకు కేటాయించిన గుర్తుల వివరాలను జనరల్ అబ్జర్వర్లు జాఫర్, మీర్ తారీఖ్ ఆలీ, పోలీస్ అబ్జర్వర్ ఉమేష్ కుమార్ సమక్షంలో ఆమె అభ్యర్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 26వ తేదిన నామినేషన్ల స్క్రూటినీ జరిగిన అనంతరం 20 మంది అభ్యర్థులు ఫైనల్ అవ్వడం జరిగిందని, అందులో ఈరోజు సయ్యద్ నవీద్ అనే వ్యక్తి ఈరోజు విత్ డ్రా చేసుకోవడంతో 19 మంది అభ్యర్థులు ఉండడం జరుగుతుందన్నారు. అందులో ముందుగా పార్లమెంటుకి 4 రికగ్నైజ్డ్ పార్టీల ద్వారా పోటీ చేస్తున్న అభ్యర్థులకు వారికి రిజర్వ్ చేసిన గుర్తులనే కేటాయించడం జరుగుతుందన్నారు. కర్నూలు పార్లమెంట్ స్థానానికి పోటీలో ఉండే అభ్యర్థులందరకి ఎన్నికలకు సంబంధించిన అన్ని ప్రొసీజర్ల మీద అవగాహన ఉండాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన నియమాలను, అందుకు సంబంధించిన మెటీరియల్ గురించి ముందుగానే చెప్పడం జరిగిందని, మరల మెటీరియల్‌లో ఉండే ప్రతి వాటిని చదువుకోవాలన్నారు. ప్రచారం, ర్యాలీలు, డోర్ టు డోర్ క్యాంపెయిన్, సమావేశాలు నిర్వహించుకొనుటకు తప్పకుండా 48 గంటలే ముందే సువిధ పోర్టల్ లో ముందస్తు అనుమతులు కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏదైనా సాంకేతిక సమస్య వల్ల దరఖాస్తును అప్లోడ్ చేయలేకపోతే ఫిజికల్ కాపీ ను కూడా సువిధ నోడల్ ఆఫీసర్ వ్యవసాయ శాఖ అధికారికి లేకపోతే డిఆర్‌ఓకి ఇవ్వవచ్చునన్నారు. ఈవీఎం మెషీన్లు కూడా మొదటి ర్యాండమైజేషన్ పూర్తి చేసుకుని పార్లమెంట్, అసెంబ్లీ కి సంబంధించి మెషీన్లు సంబంధిత నియోజకవర్గాలకు వెళ్ళిపోయాయని, అందుకు సంబంధించిన రెండవ ర్యాండమైజేషన్ చేసి వాటిని తయారు చేసుకునే పనులు కూడా త్వరలో ప్రారంభించనున్నారని అందుకు సంబంధించిన తేదీలు కూడా చెప్పడం జరుగుతుందని ఖచ్చితంగా కమ్మిషనింగ్ జరిగే ప్రక్రియను కూడా అభ్యర్థులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్‌ఓ మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

**4 రికగ్నైజ్డ్ పార్టీల ద్వారా పోటీ చేస్తున్న అభ్యర్థుల పేర్లు మరియు గుర్తులు**

బస్తిపాటినాగరాజు, తెలుగుదేశంపార్టీ, సైకిల్‌గుర్తు, రామ పుల్లయ్య యాదవ్,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ .హస్తంగుర్తు, బి.వై.రామయ్య,వైఎస్‌ఆర్సీపీ పార్టీ, ఫ్యాన్ గుర్తు.మంచాల లక్ష్మీనారాయణ, బీఎస్పీ పార్టీ, ఏనుగు గుర్తు..

**రిజిస్టర్ పార్టీ తరపున 7 మంది అభ్యర్థులు**

మల్లెపోగు నాగన్న – సోషలిస్ట్ యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా పార్టీ, బ్యాట్ గుర్తు ,రాజబాబు, అల్ పీపుల్స్ పార్టీ – టేబుల్ గుర్తు , జహంగీర్ అహ్మద్ – సోషల్ డెమోక్రటిక్ ఆఫ్ ఇండియా– గ్యాస్ సిలిండర్ గుర్తు , సల్కాపురం అమృత్ కుమార్ –లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ–వెల్ గుర్తు ,వాల్మీకి అర్జున– భారతీయ చైతన్య యోజన పార్టీ చెరుకు రైతు గుర్తు, అబ్దుల్ సత్తార్ – అన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ –విజిల్ గుర్తుజి,సుంకర శ్రీధర్– జై భారత్ నేషనల్ పార్టీ– బ్యాటరీ టార్చ్.

**8 మంది ఇండిపెండెంట్ అభ్యర్థుల పేర్లు , గుర్తులు**

బీచుపల్లి,స్వతంత్ర అభ్యర్థి– స్పానర్ గుర్తు,విజయభాస్కర్ రెడ్డిపోగు, స్వతంత్ర అభ్యర్థి, కంప్యూటర్ గుర్తు, వడ్డీ ఉరుకుందు, స్వతంత్ర అభ్యర్థి– ల్యాప్టాప్ గుర్తు, కోదండ, స్వతంత్ర అభ్యర్థి, రోడ్ రోలర్ గుర్తు, రెడ్డిపోగు ప్రవీణ్ కుమార్, స్వతంత్ర అభ్యర్థి–యాపిల్ గుర్తు, ప్రకాష్‌రెడ్డి – స్వతంత్ర అభ్యర్థి, పాట్ గుర్తు, దేవరపోగు మద్దిలేటి– స్వతంత్ర అభ్యర్థి –డైమండ్ గుర్తు, బోయ సురేష్ –స్వతంత్ర అభ్యర్థి – ఫ్లూట్ గుర్తు..



మాట్లాడుతున్నకర్నూలు పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి డా. జి.సృజన

## ఫరూక్ – భూమాల మధ్య చంద్రబాబు రాజీ చర్చలు

**– భవిష్యత్తు భరోస నాది భూమాకు చంద్రబాబు హామీ**

**– నంద్యాలలో గెలిచి తీరాలని ఫరూక్‌కు దిశ నిర్దేశం**

**నంద్యాల,మేజర్‌న్యూస్‌బ్యూరో :**నంద్యాల జిల్లాలో పర్యటిస్తున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో నంద్యాల టీడీపీ నేతలు ఫరూక్, భూమాల మధ్య రాజీ చర్చలు జరిగాయి. భూమాకు భవిష్యత్‌పై చంద్రబాబు హామీ ఇచ్చారు. నంద్యాలలో గెలిచి తీరాలని ఫరూక్‌కు దిశ నిర్దేశం చేశారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్‌రెడ్డి, ప్రభాకర్ చౌదరితో కలసి ఇద్దరి మధ్య చర్చలు జరిపారు. పార్టీ కార్యక్రమాలకు భూమాను పిలవాలని ఫరూక్‌కు సూచించినట్లు తెలుస్తోంది. ఫరూక్‌తో కలసి పార్టీ గెలుపులో భాగస్వామ్యం కావాలని భూమాకు చెప్పినట్లు తెలుస్తోంది.

## బిసివై పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి టీడీపీలో చేరిక



వెంకటేశ్వర్లు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కె.ఈ శ్యాంబాబు

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** బిసివైపార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసిన మిద్దే వెంకటేశ్వర్లు సోమవారం నామినేషన్ ఉపసంహారించుకొని టీడీపీ నియోజకవర్గ అభ్యర్థి కె.ఈ శ్యాంబాబు, టీడీపీ రాష్ట్ర నాయకులు తుగ్గలి నాగేంద్ర ఆధ్వర్యంలో బిసివై పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి ఆయనతోపాటు కార్యకర్తలు చేరారు. అనంతరం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్యాంబాబు బిసివై పార్టీ అభ్యర్థిమిద్దే వెంకటేశ్వర్లుకు కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ సిద్దాంతాలతో బిసివై పార్టీ పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థి ఉపసంహారణ చేసుకొని టీడీపీలో చేరినట్లు తెలిపారు. మా సొంత గ్రామం జొన్నగిరి గ్రామానికి ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి దత్తత తీసుకొందని, గత 5 సంవత్సారాల్లో కనీస ం తాగునీటి సమస్య కూడ తీర్చలేకపోయిందని హెద్దేవా చేశారు. వైసీపీ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి జరగలేదన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కె.ఈ శ్యాంబాబు గెలుపుకోసం కృషి చేస్తామన్నారు.

## ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ...ఇక ప్రచార యుద్ధం

(మొదటి పేజి తరువాయి)

ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు.కోడుమూరులో 14 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇందులో 5 మంది స్వతంత్రులు ఉన్నారు. తెదేపా అభ్యర్థిగా బొగ్గుల దస్తగిరి, వైకాపా అభ్యర్థిగా డాక్టర్ ఆదిమూలపు సతీష్, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే మురలీకృష్ణ బరిలో ఉన్నారు. తెదేపా, వైకాపా మధ్యే పోటీ జరగబోతోంది. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి ఎవరి ఓట్లను చీలుస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఆలూరులో 12 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇందులో ఆరుగురు స్వతంత్రులు బరిలో ఉండడం విశేషం. ఇక్కడ వైకాపా అభ్యర్థిగా విరూపాక్షి, తెదేపా అభ్యర్థిగా వీరభద్రగౌడ్ మధ్య పోటీ జరగబోతోంది. పాణ్యంలో 14 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, సీనియర్ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మరోమారు వైకాపా అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. తెదేపా అభ్యర్థిగా గౌరుచరితారెడ్డి పోటీలో ఉన్నారు. వీరిద్దరి మధ్యే పోటీ జరగబోతోంది. ఇక్కడ ఇండియా కూటమి అభ్యర్థిగా సిపిఎంకు చెందిన గౌస్‌దేశాయ్ రంగంలో ఉన్నారు.పత్తికొండ నియోజకవర్గం నుండి 10 మంది అభ్యర్థులు బరిలో మిగలగా, అందులో ముగ్గురు స్వతంత్రులు ఉన్నారు. ఇక్కడి నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి వైకాపా అభ్యర్థిగా బరిలో ఉండగా, తెదేపా అభ్యర్థిగా కెఇ శ్యాంబాబు బరిలో ఉన్నారు. వీరిద్దరి మధ్య నువ్వా నేనా అన్నట్లుగా పోటీ ఉంది.

నంద్యాల జిల్లా పరిధిలో నందికొట్కూరులో 18 మంది బరిలో ఉండగా, తెదేపా అభ్యర్థిగా గిత్తా జయసూర్య, వైకాపా అభ్యర్థిగా డాక్టర్ దారా సుధీర్ రంగంలో ఉన్నారు. వీరిద్దరి మధ్యే పోటీ ఉండబోతోంది. వీరిద్దరూ తొలిసారి పోటీ చేస్తున్నారు. ఇక్కడ అభ్యర్థులు వారే అయినా మాండ్ర శివానందరెడ్డి (తెదేపా), బైరెడ్డి సిద్ధార్థరెడ్డి (వైకాపా) మధ్యే పోటీ అన్నట్లుంది. ఇక, సిట్టింగ్ ఎమ్మెల్యే ఆర్థర్ కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై బరిలో ఉన్నారు. ఆయన కూడా గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉంది. బనగానపల్లెలో 28 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. తెదేపా అభ్యర్థిగా బిసి జనార్ధన్‌రెడ్డి, వైకాపా అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి బరిలో ఉన్నారు. వీరిద్దరి మధ్య నువ్వా నేనా అన్నట్లుగా పోటీ ఉంది. ఆళ్లగడ్డలో 18 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా, తెదేపా నుండి మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, వైకాపా నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రనాథరెడ్డి బరిలో ఉన్నారు. వీరిద్దరి మధ్య పోటీ జరగబోతోంది. శ్రీశైలం నియోజకవర్గంలో నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 18 మంది అభ్యర్థులు బరిలో నిలవగా, వైకాపా నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, తెదేపా అభ్యర్థిగా బుడ్డా రాజశేఖరరెడ్డి మధ్య పోటీ జరగబోతోంది.ఇక, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో 28 మంది బరిలో ఉన్నారు. పోటీ మాత్రం తెదేపా అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, సిట్టింగ్ ఎమ్మెల్యే, వైకాపా అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి మధ్య ఉండబోతోంది. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వైకాపా నుండి బయటకు వచ్చిన గోకుల కృష్ణారెడ్డి కూడా బరిలో ఉన్నారు. డోన్ నియోజకవర్గం కీలకమైందిగా మారింది. ఇక్కడ నుండి రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ బరిలో ఉండగా, కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాశ్‌రె డ్డి తెదేపా అభ్యర్థిగా బరిలో ఉన్నారు. వీరిద్దరి మధ్య పోరు హోరెత్తింది. గెలుపు కోసం ఇద్దరూ విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

నామినేషన్ల ఉపసంహరణ కూడా ముగియడంతో ఇక ప్రచారం ఊపందుకోనుంది. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన రోజునే తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు నంద్యాల జిల్లాలో పర్యటించారు. డోన్, నందికొట్కూరు బహిరంగసభల్లో ఆయన ప్రసంగించారు. ముందు రోజు కర్నూలు జిల్లాలో ఆయన పర్యటించారు. పత్తికొండ, కోడుమూరు, ఎమ్మిగనూరు నియోజకవర్గాల్లో ఆయన పర్యటించారు. డోన్‌లో జరిగిన సభకు పెద్ద ఎత్తున జనం హాజరయ్యారు. ఒకవైపు ఎండలు మండిపోతుండగా, మే13వ తేదీన పోలింగ్‌లోగా రాజకీయ వాతావరణం వేడెక్కబోతోంది. రెండు ప్రధాన పార్టీలకు గెలుపు అత్యంత ఆవశ్యకమైన నేపథ్యంలో ప్రతి నియోజకవర్గం కీలకమేననడంలో అతిశయోక్తి లేదు. మరి ఓటరు దేవుళ్లు ఎవరిని కరుణిస్తారో చూడాలి.

# ఆరు నెలలుగా మా గొంతెండుతోంది

**ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో ధర్నా**



ఎంపీడీవో కార్యాలయం ముందు ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహిస్తున్న కులుమాల మహిళలు

**గోనెగండ్ల,మేజర్‌న్యూస్ :** ఆరు మాసాలుగా మాగ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. పలు మార్లు అధికారులకు సమస్యను విన్నవించినప్పటికి సమస్య పరిష్కారం కాలేదు. చేసేంది లేక గోనెగండ్లకు వచ్చి ఎంపీడీవో కార్యాలయం ఎదుట కాలీ బిందెలతో ధర్నా చేస్తున్నాం అంటు కులుమాల గ్రామానికి చెందిన మహిళలు అన్నారు. దాదాపు వందమంది మహిళలు, యువకులు ఆరగంట పాటు ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు మాట్లాడుతూ గత ఆరు మాసాలుగా బీసీకాలనీ, పాత కొట్టాల, కొత్తకొట్టాల అలాగే దాదాపు 8 వీదులకు నీరు సక్రమంగా విడుదల కావడం లేదన్నారు. కావున అధికారులు స్పందించి నీటి సమ్యను తీర్చాలని కోరారు. అనంతరం ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నీటి బోరుకు భూగర్భజలాలు అడుగంటి పోవడంతో నీరు అందడం లేదని ఆయన తెలిపారు. నీరు అందని కాలనీలకు ట్యాంకర్లను ఏర్పాటు చేసి నీటి సమస్య లేకుండా చూస్తామన్నారు. ఎంపీడీవో సోనిబాయి మాట్లాడుతూ వెంటనే నీటి సమస్య ను పరిష్కరించేందకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కులుమాల గ్రామస్థులు ధర్నాను విరమించారు.

# మద్దూరు సర్పంచ్ మృతి



సర్పంచ్ లక్ష్మి ఓబులమ్మ (ఫైల్ పోటో )

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండలంలోని మద్దూరు గ్రామ సర్పంచ్ లక్ష్మీ ఓబులమ్మ (69) అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది.విషయం తెలుసుకున్న నియోజకవర్గ టిడిపి నాయకులు కిరణ్మయి,టిడిపి మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డిలు గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి,కుటుంబీకులకు తమ ప్రగాడ సానుభూతి వ్యక్తం చేసారు.సంతాపం తెలిపిన వారిలో టిడిపి నాయకులు సుబ్రమాణ్యం,లక్ష్మినారయణ, సుబ్బరాయుడు,అంజీ,పంచాయతీ కార్యదర్శి స్వర్ణకుమార్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు పట్టణంలోని వివిధ కాలనీలకు చెందిన ముస్లింలు 60 మంది యువకులు ఎమ్మిగనూరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. కాశీంవలి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన అప్సర్, మస్తాన్ వలి, ఎన్ వెంకటేష్, అమనుల రాజమ్మదుల్లా, అరిఫ్,చంద్ ,ఆటో చంద్, సయ్యద్, సైపుల్ల, చిన్న తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్, గోనెగండ్ల మండల మండల అధ్యక్షుడు ముల్ల కాసిం, యముగూర్ టౌన్ నాయకులు చిరాకుద్దీన్, లోకేష్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ లో చేరుతున్న దృశ్యం

**Change Of Name**

I Chapadu Ramachandrudu S/O Chapadu Ramalingam residing at 6-193,Near Post Office, Dornipadu. Nandyal District. Changed my name from Mangali Ramachandrudu to Chapadu Ramachandrudu. I shall use this new name for all purpose in future.

# తండ్రికి తోడుగా బుడ్డా తనయ ఇంటింటి ప్రచారం

**-సున్నిపెంటలో బుడ్డా తనయ మేఘనా రెడ్డి విస్తృతంగా ఎన్నికల ప్రచారం**



ఎన్నికల ప్రచారం చేస్తున్న బుడ్డా మేఘనారెడ్డి

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల నియోజక వర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి తనయ మేఘనా రెడ్డి గత రెండు రోజులుగా శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో విస్తృతంగా ఎన్నికల ప్రచారా న్ని నిర్వహిస్తున్నారు.మేఘనా రెడ్డి,జయ ంత్ దంపతులు 1,2 వార్డుల పరిధిలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు.ముందు గా వారు ఉదయం శ్రీ కుమార స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించి అనంతరం ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మేఘన రెడ్డి మాట్లాడు తూ..తన తండ్రి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సున్నిపెంట గ్రామంలో ఇంటి పట్టాలను పంపిణీ చేశారని, వీధిలైట్లు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.మరొక అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు.అలాగే టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను వివరించడం తోపాటు నియో జకవర్గం,రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు రెండు ఓట్లను టీడీపీకి వేయాలని ఆమె కోరారు.ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు యుగంధర్ రెడ్డి,రామ సుబ్బారెడ్డి,ఉమామహేశ్వర రావు మైలా శ్రీను,మీనిగా శ్రీనివాసులు, కన్నయ్య,ఆలేటి మల్లికార్జున, ప్రవీణ్ తేజ,మల్లేష్, నరసి ంహారెడ్డి, నాగళ్ళ సురేష్,రూఫర్స్, సామేల్,పళస్వామి,కాంట్రాక్టర్ సుభాన్,జడ్డా,రవి,రాజు ముంతా జ్,జరీనా బేగం,బిజెపీ నేతలు సోమి శెట్టి మల్లికార్జున రావు,గెల్లి వెంకటేశ్వర్లు,నడింపల్లి మల్లికా ర్జున,జనసేన నేత సాయిరాం తదితరులు ఉన్నారు.

# శ్రీశైలంలోని పొన్నూరు, పెద్ద సత్రాలకు మరమ్మత్తులు చేయాలి

**-ఐఎఫ్టియు ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు ఆశీర్వాదం**

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల దేవస్థానం పరిధిలోని పొన్నూరు, పెద్ద సత్రాలకు తక్షణమే మరమ్మతు పనులు చేపట్టాలని ఐఎఫ్టియు ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు వై.ఆశీర్వాదం డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ..దేవస్థానం పరిధిలో పని చేస్తున్నటువంటి ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు ఆ సత్రాలలో నివాస ఉంటున్నారని,ఆ సత్రాలు శిథిలావస్థకు చేరుకోవటంతో వారు భయాందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.



**డీజీపీ పీవీ సునీల్ కుమార్ పై**

# టీడీపీ ఫిర్యాదు చేయడం శోచనీయం

**-ఏఐఎం రాయలసీమ జోనల్ ఇన్చార్జి గంగుమాల శోభన్ బాబు**



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** టీడీపీ నేత వర్ల రామయ్య,ఆ పార్టీ నేతలు తమ ఉనికిని చాటుకునేందుకు నిజాయితీ గల డీజీపీ పీ.వీ. సునీల్‌కుమార్‌పై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం శోచనీయమని అంబేద్కర్ ఇండియా మిషన్(ఏఐఎం) రాయలసీమ జోనల్ ఇంచార్జ్ గంగుమాల శోభన్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.శ్రీశైలం ప్రాజెక్టులో సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల టీడీపీ నేతలు సునీల్‌కుమార్‌పై ఎన్నికల ప్రత్యేక పరిశీలకుడు మిశ్రా,ఎన్నికల అధికారి మీనాకు ఫిర్యాదు చేయటం శోచనీయమని,దీనిని శోభన్‌బాబు తీవ్రంగా ఖండించారు. దళితుల అభ్యున్నతి కోసం,దళిత వాడలను ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని కోరుతూ ఎన్నో ఏళ్లుగా సునీల్‌కుమార్ నేతృత్వంలో దళితులు ఉద్యమాలు చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు.సునీల్ కుమార్ ఏ రోజు కూడా ప్రభుత్వానికి అనుకూలంగా పని చేయలేదని, ప్రతిపక్ష నేతలు ప్రజా సమస్యలపై ప్రభుత్వంతో పోరాడాలి తప్ప అధికారులను తరచుగా వివాదాల్లోకి లాగి వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం సరికాదన్నారు. ప్రతి సమస్యను సునీల్‌కుమార్‌కు ఆపాదించడం,తద్వారా రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం మానుకోవాలని హితవు పలికారు. అవాస్తవాలు మాట్లాడటం తగదని, తప్పుడు ప్రచారం మానుకోవాలని శోభన్‌బాబు హెచ్చరించారు.

# శాంతి భద్రతలకు ప్రాధాన్యత

**– నంద్యాల ప్రజలకు అండగా నిలుస్తా**
**– వైసీపీని నేల కూల్చండి**
**– కృష్ణాపురం ప్రజా గళంలో మాజీ మంత్రి ఫరూక్**

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** కూటమి ప్రభుత్వంలో శాంతి భద్రతలకు ప్రాధాన్యత కల్పిస్తామని మాజీ మంత్రి ఫరూక్ అన్నారు. నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం ఎం కృష్ణాపురం ప్రజాగళంలో ఆయన పాల్గొన్నారు. అంతకు ముందు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షులు తులసీశ్వరరెడ్డి అధ్యక్షతన టీడీపీ నాయకులు బాలీశ్వరరెడ్డి, ఖాదర్‌బాష, శివనాగిరెడ్డి, మురళి కృష్ణ, శివరామిరెడ్డిల ఆధ్వర్యంలో ప్రజా గళంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల ప్రజలకు అండగా నిలుస్తానన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని నేలకూల్చాలని పిలుపునిచ్చారు. జగన్‌ను ఓటు అనే ఆయుధంతో పాతాళానికి తొక్కేయ్యాలన్నారు. సంపద అంతా శిల్పా కుటుంబం వద్దే ఉందన్నారు. నంద్యాల ప్రజలు ఉపాధి కోసం బయట ప్రాంతాలకు వెళ్తుంటే శిల్పా కుటుంబం చోద్యం చూస్తుందన్నారు. డబ్బు సంపాదనపై ఉన్న శ్రద్ధ పాలనపై లేదన్నారు. సామంతుల పాలన సాగిస్తున్నారన్నారు. దోపిడీలకు, దౌర్జన్యాలకు, రౌడీయిజాలకు శిల్పా కుటుంబం నంద్యాలను కేరాఫ్ అడ్రస్‌గా మార్చిందన్నారు. ఆ కుటుంబాన్ని ప్రశ్నిస్తే కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటు ద్వారా బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. సగటు మనిషికి రక్షణ కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. నంద్యాల ఎమ్మెల్యేకు నంద్యాల అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. గ్రామ సమస్యలను అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామన్నారు.



మాట్లాడుతున్న ఫరూక్



మ్యానిఫెస్టోను వివరిస్తున్న ఫయాజ్

**చేరికలు :** వైసీపీ నుంచి పలువురు టీడీపీలో చేరారు. వారికి ఆయన కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ నాయకులు శేఖర్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, మద్దిలేటి, రమణ, మనోజ్, వెంకట్, ప్రేమ్‌కుమార్, గణేశ్, పాండురంగారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డితోపాటు 50 మంది టీడీపీలో చేరారు.

**యువత బాధ్యతను చేపడతాం – ఫరూక్ తనయుడు ఫయాజ్ :** నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ : కూటమి ప్రభుత్వంలో యువత బాధ్యతను చేపడతామని ఫరూక్ తనయుడు ఫయాజ్ అన్నారు. సోమవారం ఆయన వైఎస్సార్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ నాయకులు బుగ్గరాముడు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమల కోసం మెరుగైన పాలసీని తీసుకొని వస్తామని అన్నారు. మన ప్రాంత యువతకు ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఉద్యోగ అవకాశాలు ఎక్కువ కల్పించే పరిశ్రమలకు ప్రోత్సహకాలు అందిస్తామన్నారు. రాష్ట్రంలో యువత ఉద్యోగ, ఉపాధి కోసం ఇంకెన్నాళ్ళు ప్రక్క రాష్ట్రాలకు వెళ్లి బ్రతుకుతారన్నారు. ఒక్క పరిశ్రమ వస్తే అనుబంధంగా అనేక పరిశ్రమలు వస్తాయన్నారు. దీంతో పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రాష్ట్రలో యువత భవిష్యత్ కోసం రాష్ట్రానికి పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందన్నారు. నంద్యాల రూపురేఖలు మార్చడానికే ఎన్నికల్లో పోటీకి తన తండ్రి దిగారన్నారు. పన్నుల భారంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నంద్యాల నుంచి పోటీ చేస్తున్న ఫరూక్, బైరెడ్డి శబరికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు.

సూర్య

మంగళవారం | 30 ఏప్రిల్ 2024

# వైకాపాను గెలిపించండి..వైకాపా అభ్యర్థి ఎమ్మెల్యే గంగుల నాని

**వైకాపా అభ్యర్థి ఎమ్మెల్యే గంగుల నాని, భూమా కిషోర్ రెడ్డి ల విస్తృత ప్రచారం రోడ్ షోకు విశేష జన స్పందన**



గజమాలతో ఇరువురిని సత్కరిస్తున్న అభిమానులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** వైకాపాతోనే అభివృద్ధి సంక్షేమం అని శాసన సభ్యులు వైకాపా ఎమ్మెల్యే గంగుల నాని, తాలూకా వైకాపా నేత భూమా కిషోర్ రెడ్డిలు అన్నారు. సోమవారం ఆళ్లగడ్డ మండలంలో వారు విస్తృత ప్రచారం నిర్వహించారు. చింతకొమ్మదిన్నె, పాత కందుకూరు,ఎస్‌లింగందిన్నె, గుబగుండం,గోపాలపురం, పేరాయిపల్లి, జి జంబుల దిన్నె, నల్లగట్ల, బత్తలూరు, బృందావనం, నందింపల్లె, శాంతినగరం, విజయనగరం గ్రామాలలో వారు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల నాని మాట్లాడుతూ వైకాపా ఐదు సంవత్సరాల పాలనలో ప్రతి ఇంటికి



రోడ్డు షో నిర్వహిస్తున్న వైసీపీ నాయకులు

సంక్షేమం జరిగిందని ప్రతి గ్రామంలో అభివృద్ధి జరిగిందన్నారు. మరోసారి వైకాపాను గెలిపిస్తే పెద్ద ఎత్తున సంక్షేమం అభివృద్ధి జరుగుతుందన్నారు. తాలూకా వైకాపా నాయకులు భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ మంచి చేసే వారికి ఓటు వేయాలని మే 13 న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆళ్లగడ్డ వైకాపా అభ్యర్థి, ఎమ్మెల్యే గంగుల నానిని, నంద్యాల పార్లమెంట్ వైకాపా అభ్యర్థి పోచ బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. వీరు నిర్వహించిన రోడ్డు షోలకు విశేష స్పందనలభించింది. ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి, కౌన్సిలర్ గౌట్లూరు సుధాకర్‌రెడ్డి, వైకాపా నాయకులు కూలూరు నరసింహారెడ్డి, యాద వాడ నరసింహారెడ్డి, కసెట్టి నాగేశ్వరరావు, గంగుల రామిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమాభివృద్ధి కావలంటే వైసిపి గెలిపించండి



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వైసీపీ అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి సోదరి గంగుల అవంతికారెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం ఆమె నగళ్లపాడు, కలుగోట్లపల్లె,నేలంపాడు గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్ళి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైసిపి నియోజకవర్గ అభ్యర్థి తన సోదరుడు గంగుల బిజేంద్రారెడ్డి ని,నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి పోచా బ్రహ్మానందారెడ్డిలను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి వీరభద్రుడు,మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి,సర్పంచు దస్తగిరిరెడ్డి,చాగలమర్రి ఉపసర్పంచ్ సోహెల్,వైసిపి నాయకులు చిన్నరాముడు, బ్రహ్మానంద రెడ్డి,నరసింహారెడ్డి,రమణారెడ్డి సుదర్శన్ రెడ్డి,గుండుసా, రఘునాథరెడ్డి, సంజీవరెడ్డి,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు స్లిప్పులు పంపిణీ

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండలంలోని వివిధ గ్రామాలతో పాటు పట్టణంలో ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. పట్టణంలోని వార్డుల్లో బూతుల వారిగా తిరిగి ఓటరు స్లిప్పులను పంపిణీ చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో వారివారి వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు స్లిప్పులను పంపిణీ చేసినట్లు బిఎల్‌ఓలు తెలియజేశారు.



ఓటర్ స్లిప్ లను పంపిణీ చేస్తున్న బిఎల్‌ఓ

# ముస్లిం, మైనార్టీలకు అండగా తెలుగుదేశం పార్టీ

- **టీడీపీతోనే ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి**
- **ఓటమి భయంతోనే టిడిపి, బిజెపి పొత్తుపై అబద్ధపు ప్రచారాలు**
- **ముస్లిం మైనార్టీల ఆత్మీయ సభలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ, ఎంపీ అభ్యర్థి నాగరాజు**
- **భారీగా తరలివచ్చిన ముస్లిం మైనార్టీలు**



మైనార్టీల సభలో మాట్లాడుతున్న బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ముస్లిం మైనార్టీల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. ముస్లిం మైనార్టీలకు అండగా తెలుగుదేశం పార్టీ నిలబడుతుంది అని ఎమ్మిగనూరు టీడీపీ అభ్యర్థి బీవీ జయనాగేశ్వరరెడ్డి, ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజు, రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తక్ అహ్మద్ లు స్పష్టం చేశారు. సోమవారం పట్టణంలోని స్థానిక ఖుని పంజా మైదానంలో బీవీ ఆధ్వర్యంలో ముస్లింల పిలుపు..టీడీపీ గెలుపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తక్‌అహ్మద్, కర్నూలు టీడీపీ ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వైసీపీ పాలనలో ముస్లిం మైనార్టీలపై దాడులు అధికమయ్యాయని ఆరోపించారు. వినుకొండలో పేద ముస్లిం కుటుంబానికి చెందిన ఇల్లును వైసిపి నాయకులు కూల్చి వేశారని, గోనెగండ్ల లో ఎర్రబాడు గ్రామంలో మైనార్టీ బిడ్డను మానభంగం చేసి చంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్యకు వైసీపీ పార్టీ నాయకులే కారణమని దుయ్యబట్టారు. వైసీపీ నాయకులు ఓటమి భయంతోనే టీడీపీ – బీజేపీ పొత్తుపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. నిన్న మొన్నటి దాకా బీజేపీతో చట్టాపట్టాలేసుకుని తిరిగిన సీఎం జగన్, వైసీపీ నాయకులునేడుఎన్డీఏ కూటమిపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని బీజేపీ పార్టీతో టిడిపి పొత్తు పెట్టుకుందని స్పష్టం చేశారు. టీడీపీ పార్టీతోనే ముస్లిం, మైనార్టీలకు రక్షణ అని తేల్చి చెప్పారు. టిడిపి హయాంలోనే ముస్లింల సంక్షేమం, అభివృద్ధి జరిగిందని పేర్కొన్నా రు. మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి మైనార్టీల కోసం మైనార్టీ కాలనీ, ఎన్టీఆర్ కాలనీలను ఏర్పాటు చేసి ఇళ్ల స్థలాలు అందించారని గుర్తు చేశారు. చంద్రబాబు హయాంలో మైనార్టీల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. రంజాన్ తోఫా, విదేశీ విద్య, మసీదుల అభివృద్ధి, ఇమామ్, మౌజాన్లకు గౌరవ వేతనం వంటి అనేక కార్యక్రమాలు చేసినవి ప్రజలందరికీ తెలుసన్నారు. టీడీపీ దుల్హన్ పథకం ప్రవేశపెడితే దాన్ని వైసీపీ ప్రభుత్వం ఆంక్షలు పెట్టి ఆ పథకాన్ని నీరుగార్చిందని విమర్శించారు. రానున్న తెలుగుదేశం ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి తమను ఆశీర్వదించాలని వారు విజ్ఞప్తి చేశారు. చంద్రన్న పాలనలోనే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమానికి భారీగా ముస్లిం మైనారిటీలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు హుసేన్ పీరా, మైనార్టీ నాయకులు హాజీ బడేసా, గుల్లా సలాం, జహంగీర్, తురేగల్ నజీర్ అహమ్మద్, కలీముల్లా, సలీమ్, దాదా సాహెబ్, సాబీర్, బందే నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా గెలుపును భుజస్కందాలపై వేసుకున్న భూమా కిషోర్ రెడ్డి



ఎమ్మెల్యే గంగుల నానితో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న భూమా కిషోర్ రెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ నియోజకవర్గంలో మే 13న జరిగే ఎన్నికల్లో వైకాపా జెండా రెపరెపలాడించేందుకు తాలూకా వైకాపా నాయకులు భూమా కిషోర్ రెడ్డి నిర్విరామంగా కృషి చేస్తున్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైకాపాతీర్థం పుచ్చుకున్న నాటి నుండి ఆయన నియోజకవర్గంలో వైకాపా గెలుపు కోసం అలుపెరగకుండా శ్రమిస్తున్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల నానితో కలిసి నియోజకవర్గంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలోని తనకు పట్టున్న గ్రామాలలో పూర్తిస్థాయిలో వైకాపాకు మెజారిటీ వచ్చే విధంగా పనిచేస్తున్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో జరిగిన సంక్షేమం అభివృద్ధిని ఓటర్లకు వివరిస్తున్నారు. ప్రతి గ్రామంలో ఉన్న తన వర్గాన్ని శాసనసభ్యులు గంగుల నాని వర్గం కలిసి ఓటర్లతో మమేకం చేయడంలో సఫలీకృతులయ్యారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే గంగుల నానిని గెలిపించేందుకు భూమా కిషోర్ రెడ్డి నిర్విరామంగా కృషి చేస్తున్నారు అని చెప్పవచ్చు.

# వైసిపి ప్రభుత్వం లోనే గ్రామాలు అభివృద్ధి

**పత్తికొండ టౌన్ మేజర్ న్యూస్ :** వైసిపి ప్రభుత్వం లోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే శ్రీ దేవమ్మ పేర్కొన్నారు సోమవారం పందికోన గ్రామంలో మండల కన్వీనర్ కారం నాగరాజు వైసిపి నాయకులు రైట్స్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీదేవమ్మ జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో పందికోన గ్రామం అభివృద్ధి చెందిందని సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు సిసి రోడ్డులు గ్రామములో కొన్ని కోట్ల అభివృద్ధి పనులు చేశామని టిడిపి ప్రభుత్వంలో ఏమాత్రం అభివృద్ధి చేయలేదని టిడిపి నాయకులు మోసపూరిత మాటలు చెబుతున్నారని టిడిపి నాయకులకు మాటలు ఎక్కువ పని తక్కువ అని ఎద్దేవా చేశారు వైసిపి పార్టీ గెలవడం ఖాయమని మరొకసారి జగన్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్త ం చేశారు గెలిచిన అనంతరం తాగునీటి కోసం ఇబ్బందులు తలెత్తకుండా ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కారం నాగరాజు వైసీపీ నాయకులు రైడ్స్ వెంకటేశ్వర్లు సోమశేఖర్ తిమ్మరాజు రవి వెంకటేశ్ సహదేవుడు ఆదినారాయణ వీరాంజనేయులు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు



**శ్రీశైలంలో వైభవంగా**

# మల్లన్న వెండి రథోత్సవం

**శ్రీశైలం,మేజర్ న్యూస్ :** శ్రీశైల క్షేత్రంలో సోమవారాన్ని పురస్కరించుకొని భ్రమరాంబ మల్లికార్జున స్వామి,అమ్మవార్లకు సాయంత్రం వెండి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి,అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ సేవను నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై ఆశీనులను చేసి,అర్చకులు వేద మంత్రోచ్ఛరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు,కార్యకర్తలు

**బనగానపల్లె ,మేజర్‌న్యూస్ :**



బనగానపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన చేరికల కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్థన్ రెడ్డి మద్దతుగా కొలిమిగుండ్ల మండలం, రాఘవరాజు పల్లె గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు అంబటి నాగి రెడ్డి, అరుణ్ బాబు, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేష్, చంద్రమోహన్ రెడ్డి తదితర కుటుంబాలు టీడీపీ లో చేరారు. వారికి బీసీ జనార్దన్ రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి గారు మాట్లాడుతూ త్వరలో రాష్ట్రంలో మన ప్రజా ప్రభుత్వం ఏర్పడబోతుంది, అందరం కలిసి చంద్రబాబుని ముఖ్యమంత్రిగా చేసుకుందాము అని పిలుపునిచ్చారు. టీడీపీ లో చేరిన ప్రతీ ఒక్కరికి సముచిత స్థానం ఉంటుంది అన్నారు. చేరిన నాయకులు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు వల్లనే రాష్ట్రం మరియు బీసీ జనార్దన్ రెడ్డి వల్లనే బనగానపల్లె నియోజకవర్గం అభివృద్ధి చెందు తాయని, మరియు చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతోనే ఆంధ్ర రాష్ట్రానికి నిజమైన సంక్షేమం వస్తుందని వైసీపీ ని వీడి టీడీపీలో చేరడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు గ్రామ టిడిపి శ్రేణులు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

# గంగుల సుదర్శన్ రెడ్డి ఇంటింటి ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న వైకాపా నాయకులు గంగుల సుదర్శన్ రెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** అభివృద్ధి ప్రదాత, సంక్షేమనేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్నిమరోసారి ఆశీర్వదించాలని వైకాపా తాలూకా సీనియర్ నాయకులు గంగుల సుదర్శన్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి సంక్షేమం కావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి గంగులనాని, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నాయక్ రసూల్, వైకాపా నాయకు లు సింగం వెంకటేశ్వర్ రెడ్డి, గోపవరం నరసింహారెడ్డి, పాలసాగరం రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్రులతో బలవంతపు ఉపసంహరణకు ప్రయత్నం

**- కోట్ల సుజాతమ్మ ఆగ్రహం - సమయం ముగిసిందన్న అధికారులు**



స్వతంత్ర్య అభ్యర్థి ఆనంద్

**డోన్, మేజర్ న్యూస్ :** డోన్ నియోజకవర్గంలో ఒక స్వతంత్ర అభ్యర్థిని నామినేషన్ ఉపసంహరించుకోమని కొందరు ఒత్తిడి చెయ్యడం డోన్ పట్టణంలో కలకలం రేగింది. నామినేషన్ల ఉపసంహరణకు చివరిరోజైన సోమవారం స్వతంత్ర అభ్యర్థి ఆనంద్ పట్టణంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి గుర్తు కేటాయించారేమో తెలుసుకునేందుకు వెళ్లారు. అక్కడ అధికారులు నామినేషన్లు ఎక్కువగా ఉన్నాయని ఉపసంహరించుకుంటే బాగుంటుందని ఆ అభ్యర్థికి సూచించినట్లు తెలిసింది. అందుకు ఆయన నిరాకరించి తన గుర్తు ఏమిటో చెప్తే ప్రచారం ప్రారంభిచుంటానని స్పష్టం చేశారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి అభ్యర్థి కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి సతీమణి కోట్ల సుజాతమ్మ మరో నేత సుబ్బారెడ్డి తో కలిసి హుటాహుటిన ఎన్నికల అధికారి కార్యాలయానికి చేరుకొన్నారు. అక్కడ అధికారులతో స్వతంత్ర అభ్యర్థి ఎందుకు ఉపసంహరించుకోవాలో చెప్పాలంటూ నిలదీశారు. సుబ్బారెడ్డి సైతం స్వతంత్ర అభ్యర్థి ఉపసంహరించుకునే ప్రశ్న లేదని అధికారులకు తేల్చి చెప్పారు. ఆర్వో కార్యాలయంలో ఈ చర్చ జరుగుతున్న సమయంలోనే వైసీపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో అక్కడ కనిపించడటంతో నామినేషన్ ఉపసంహరణ అంశం ఉద్రిక్తతకు దారితీసింది. అధికారులు మాత్రం తాము ఉపసంహరించుకోమని చెప్పలేదని నామినేషన్లు ఎక్కువగా ఉన్నాయన్న విషయం మాత్రమే స్వతంత్ర అభ్యర్థికి తెలియజేశామని సుజాతమ్మ సుబ్బారెడ్డి లకు స్పష్టం చేశారు. ఉపసంహరణకు సమయం ముగిసిందని ఇక పోటీలో ఉన్నట్లేనని స్వతంత్ర అభ్యర్థి ఆనంద్‌కు తెలిపారు. అభ్యర్థులందరికీ గుర్తు కేటాయించిన తర్వాత సమాచారం పంపుతామని అభ్యర్థి ఆనంద్‌కు తెలియజేశారు. దాంతో ఉపసంహరణ అంశానికి తెరపడింది. అక్కడి నుంచి సుజాతమ్మ, సుబ్బారెడ్డిలు వెనక్కి రాగా కొద్దిసేపటికే ఆనంద్ టిడిపి కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను దళితుడిని తన సిద్ధాంతాల కోసం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని నిర్ణయించుకుని నామినేషన్ వేశానని తెలిపారు. ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత ఆర్వో కార్యాలయానికి వెళ్ళగా తన నామినేషన్ ఉపసంహరించుకోమని ఓ అధికారి ఒత్తిడి తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఎందుకని తాను ప్రశ్నిస్తే నామినేషన్లు ఎక్కువగా ఉన్నాయని రెండు ఈవీఎంలు అవసరమవుతాయి కాబట్టి ఉపసంహరించుకుంటే ఒక్క ఈవీఎంతో ఎన్నికలు ముగించవచ్చని తనతో అన్నట్లు ఆనంద్ స్పష్టం చేశారు. అందుకు తన నిరాకరించడంతో మరికొందరు ప్రైవేటు వ్యక్తులు కూడా ఉపసంహరించుకోవాలని పట్టు పట్టినట్లు వెల్లడించారు. అయితే చట్టంలో ఒకరిద్దరు మాత్రమే పోటీ చేయాలని నిబంధన తీసుకువస్తే తాము పోటీ చేసే వారమే కాదని ఆ దిశగా చట్టం చేయమంటూ తాను అధికారులతో తెలిపారని అన్నారు. సుజాతమ్మ సుబ్బారెడ్డిలు రాకపోయి ఉంటే తనను తీవ్ర ఒత్తిడికి గురి చేశారు అని ఆందోళన చెందారు ప్రజాస్వామ్యంలో పోటీ చేసే అవకాశం అందరికీ ఉంది కాబట్టే పోటీచేశానని అన్నారు. తాను పోటీ నుంచి తప్పుకుంటే ఎవరికి ప్రయోజనమో వారే ఒత్తిడి తీసుకువచ్చి ఉంటారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. దళితుడను అయినందుకే ఒత్తిడి ఒత్తిడి చేశారని ఆనంద్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఒత్తిళు మంచిది కాదని ఆయన అన్నారు.

# బ్యాంక్ అకౌంట్ ద్వారా పెన్షన్ పంపిణీ

**– 25 శాతం డోర్ టు డోర్ పంపిణీ – జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు**

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులకు నేరుగా బ్యాంక్ అకౌంట్ ద్వారా సంబంధిత పెన్షన్ మొత్తం జమవుతుందని జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఉన్న పెన్షన్ లబ్ధిదారులకు డోర్ టు డోర్ పంపిణీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. విభిన్న ప్రతిభావంతులు, దీర్ఘకాలిక వ్యాధితో మంచానికే పరిమితమైన వారు, అస్వస్థతతో ఉన్నవారు, నడవలేక వీల్ చైర్స్‌లో ఉన్న వారు, సైనిక సంక్షేమ పెన్షన్ పొందుతున్న వృద్ధ మహిళలకు సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దనే పెన్షన్లు పంపిణీ చేస్తారని తెలిపారు. ప్రతి పెన్షన్‌దారునికి వారి బ్యాంక్ అకౌంట్‌కు నగదు జమవుతుందన్నారు. పెన్షన్‌దారుల వివరాలు ముందుగానే సచివాలయం అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఏ ఒక్క పెన్షనర్ సచివాలయానికి రావాల్సిన అవసరం లేదన్నారు. ఏప్రిల్ 24వ తేదీలలో పెన్షన్ డోర్ డెలివరీ ద్వారా అందించిన వారందరికీ సచివాలయం సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయబడుతుందన్నారు. మే 1వ తేదీ అందించడం జరుగుతుందని తెలిపారు. మిగిలిన వారందరికీ వారి వారి అకౌంట్‌లలో డిబిటి ద్వారా పెన్షన్ బదిలీ చేస్తామన్నారు. ఈ పెన్షన్ మొత్తాన్ని మే 1వ తేదీ ఉదయం 10:30 గంటలకు వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. డోర్ డెలివరీ ద్వారా 51,187 పింఛన్‌దారులకు రూ.14.72 కోట్లు, అలాగే డిబిటి ద్వారా 1,71,215 పింఛన్‌దారులకు రూ.51.36 కోట్లు వెరసి మొత్తం జిల్లాలో 2,22,402 పింఛన్‌దారులకు రూ.66.08 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో మనకు హక్కులు లేకుండా చేస్తున్న వైయస్ జగన్



ప్రచార సభలో మాట్లాడుతున్న జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనేది అతి భయంకరమైన చట్టమని, ఆ చట్టాన్ని మన రాష్ట్రంలో తెచ్చి మన ఆస్తి పై మనకు హక్కులు లేకుండా చేసే చర్యలకు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పాల్పడుతుందని ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆచట్టాన్ని రద్దు చేస్తుందని తాలూకా జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి అన్నారు. సోమవారం ఆళ్లగడ్డ ఉమ్మడి టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ తో కలిసి ఆయన సిరివెళ్ల రుద్రవరం మండలాల్లో నిర్వహించిన ప్రజాగలం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనము కష్టపడి సంపాదించుకున్న ఆస్తిని మనవి కాకుండా చేసేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చిందని ఇది ప్రజలు గమనించాలని కోరారు. మన ఉమ్మడి ప్రభుత్వం రాగానే ఆ చట్టాన్ని రద్దు చేస్తామన్నారు. నవరత్నాల పేరుతో పది రూపాయలు ఇచ్చి మన నుండి 100రూపాయలుదోచుకుంటున్నారనిఆయన ఆరోపించారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం ఉమ్మడి టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియను, నంద్యాల పార్లమెంట్ టిడిపి అభ్యర్థి బైరెడ్డి శబరిని గెలిపించాలనిఆయన ఓటర్లను అభ్యర్థించారు. నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ వైకాపా తమ సొంత ఛానల్, సొంత పేపర్లో తనపై లేనిపోని అవాస్తవ కథనాలు రాస్తున్నారనివిమర్శించారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో తనపై చేసిన ఆరోపణలను ఒక్కటి కూడా నిరూపించలేకపోయారన్నారు. ఉమ్మడి ప్రభుత్వంతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని భవిష్యత్ గ్యారెంటీలోని సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు జన రంజకంగా సంక్షేమందక్కుతుందన్నారు. నియోజకవర్గాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగెల సోదరులు సర్పంచ్ విశ్వనాథరెడ్డి, సుధాకర్ రెడ్డి, జున్ను ప్రసాద్ రెడ్డి, మిద్దె రాంపుల్లయ్య, డాలు రత్నమయ్య, పెద్ద సంఖ్యలో టిడిపి జనసేన, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ జెండా - ఎమ్మిగనూరు అభివృద్ధే నా అజెండా..!

- **ఎన్నడూ ఎమ్మిగనూరు ప్రజల ముఖం చూడనోళ్లు, ఇప్పుడు డబ్బు సంచులతో వస్తున్నారు జాగ్రత్త.!**
- **ఎమ్మిగనూరుకు ఆర్డీఎస్, టెక్స్ టైల్ పార్కును తీసుకొస్తా**
- **కర్నూలు - మంత్రాలయం వయా ఎమ్మిగనూరు రైల్వే లైన్ ను తెచ్చేందుకు కృషి**
- **యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడమే నా లక్ష్యం**
- **యువత గర్జనలో టీడీపీ అభ్యర్థి బీవీ జయనాగేశ్వరరెడ్డి**



యువతనుద్దేశించి మాట్లాడుతున్న బీవీ జయనాగేశ్వరరెడ్డి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** 'మనకు బంధువులు అంటూ ఎవ్వరూ లేరు గానీ, ఎమ్మిగనూరు ప్రాంత ప్రజలే మనకు నిజమైన బంధువులు. ఆ ప్రజలు మనకు అండగా ఉన్నంతవరకూ టిడిపి పార్టీని, మనల్ని ఎవ్వరూ ఏమి చెయ్యలేరు. అలాంటి ఎమ్మిగనూరు ప్రాంతాన్ని, ప్రజలను అభివృద్ధిపథంలో నడిపించడం నీ ముందున్న లక్ష్యం..'అని మా తండ్రి బీవీ మోహన్ రెడ్డి మరణించేముందు తనకు చేతిలో చెయ్యేసి చెప్పిన మాటలివి. అప్పటినుంచి టిడిపి జెండా –ఎమ్మిగనూరు అభివృద్దే నా అజెండాగా పెట్టుకున్నాను అని ఎన్డీఏ కూటమిఎమ్మిగనూరు అభ్యర్థి డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం స్థానిక సోమప్ప మెమోరియల్ ఫంక్షన్ హాల్ లో యువతతో సమావేశం నిర్వహించారు. అధికసంఖ్యలో హాజరైన యువత, కార్యకర్తలను ఉద్దేశించి బీవీ మాట్లాడారు. వైఎస్ జగన్ ఎన్నికలముందు.. ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తానని, పోలవరం పూర్తి చేస్తానని, ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ఇస్తానని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తే ఉద్యోగాలు వస్తాయని, మెగా డీఎస్సీ ఇస్తాం అంటూ నమ్మించి యువతకు జగన్ తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక యువతకు గంజాయి మాత్రం అలవాటు చేశారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు కియా పరిశ్రమను రాయలసీమకు తీసుకొచ్చి వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు ఇచ్చారని గుర్తు చేశారు. ప్రజల్లో తాను ఎక్కడకు వెళ్లినా యువకులు ఉద్యోగాలు, ఉపాధిలేక చాలా ఇబ్బంది పడుతున్న ఘటనలు కళ్లకు కనిపిస్తున్నాయని తెలిపారు. వ్యవసాయాన్నే నమ్ముకున్న యువ రైతులు ప్రస్తుతం నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నారని బీవీ ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరు ప్రాంతానికి ఆర్డీఎస్ ప్రాజెక్టు, టెక్స్ టైల్ పార్క్ పరిశ్రమ వస్తే నిరుద్యోగులకు ఏవిధంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించవచ్చునో బీవీ జయనాగేశ్వరరెడ్డి యువకులకు వివరించారు. ఆర్డీఎస్ ప్రాజెక్టు ద్వారా కొన్ని వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చు. దీంతో ఎమ్మిగనూరు ప్రాంత రైతుల జీవితాలు బాగుపడతాయని పేర్కొన్నారు. అదేవిధంగా టెక్స్ టైల్ పార్కు పరిశ్రమ ఏర్పాటు ద్వారా ఎమ్మిగనూరు యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా వేల సంఖ్యలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించవచ్చన్నారు. అలాగే కర్నూలు – మంత్రాలయం వయా ఎమ్మిగనూరుకు రైల్వే లైన్ ప్రాజెక్టును తప్పక తీసుకొస్తానని యువకుల హర్షధ్వానాల మధ్య బీవీ ప్రకటించారు. దీనివల్ల ఎమ్మిగనూరులోట్రాన్స్‌పోర్ట్,వ్యాపారరంగంపెరుగుతుంది. మెరుగైన రవాణా సౌకర్యంతో ఎమ్మిగనూరు ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని బీవీ స్పష్టం చేశారు. నా తండ్రి మాజీ మంత్రి బివి మోహన్‌రెడ్డి కలను నెరవేరుస్తానని ఆయన హామీ ఇచ్చారు. గతంలో ఎమ్మిగనూరుకు నవోదయ, కృషి విజ్ఞాన కేంద్రం, మున్సిపాలిటీ వంటి వాటిని తీసుకొచ్చి నా తండ్రి బివి మోహన్ రెడ్డి ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. 2019లో తాను ఓడిపోయినా.. ఎమ్మిగనూరులోనే ఇల్లు తీసుకుని భార్యాపిల్లలతో నివాసం ఉంటున్నాను. తనపై రకరకాల ప్రచారాలు చేసినా.. ఈ ఐదేళ్లు అన్నిటినీ తట్టుకుని ఎమ్మిగనూరు ప్రజల కోసం, కార్యకర్తల కోసం వారికి నిత్యం అందుబాటులో ఉంటున్నానని వ్యాఖ్యానించారు. అయితే ఇన్నాళ్లు ప్రజల బాగోగులను ఏమాత్రం పట్టించుకోనివారు, కనీసం ఎమ్మిగనూరు ముఖం కూడా చూడనివారు ఎన్నికలు వచ్చేసరికి హైదరాబాదు నుంచి డబ్బుల సంచులతో ఎమ్మిగనూరుకు వస్తున్నారుఅంటూ..వైసీపీ అభ్యర్థి బుట్టా రేణుకను ఉద్దేశించి బివి జయనాగేశ్వరరెడ్డి పరోక్ష విమర్శలు చేశారు. హైదరాబాద్ నుండి ఎమ్మిగనూరు ప్రజలను, ఓటర్లను కొనుగోలు చేసేందుకు వస్తున్నారని బీవీ ఆరోపించారు. మీరంతా చాలా అప్రమత్తంగా ఉండాలని, వైసీపీ వాళ్ల మాయమాటలను ఎవరూ నమ్మవద్దంటూ ప్రజలను కోరారు. రాష్ట్రంలో పెట్టుబడులు రావాలన్నా.. పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నా.. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబుకే సాధ్యం అవుతుందని తేల్చి చెప్పారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకాలలో యువతకు, రైతులకు భరోసానిచ్చే విధంగా మేనిఫెస్టో ఉన్నట్లు చెప్పారు. ఇవన్నీ జరగాలంటే 'రాష్ట్రంలో బాబును రప్పిద్దాం' అనిఎలాఅంటున్నామో, ఎమ్మిగనూరులో మీ బీవీని మళ్ళీ రప్పించాలంటూ..యువతకు, ప్రజలకుబీవీ పిలుపునిచ్చారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి నిండు మనస్సుతో తనను ఆశీర్వదించా లని ఎమ్మిగనూరు ప్రజలకు బీవీ జయనాగేశ్వరరెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలుగు యువత అధ్యక్షుడు కృష్ణ తేజ నాయు డు, రంజిత్, నాగరాజు, రాజశేఖర్, వీరేష్, రామ్మోహన్ నాయుడు, సురేష్ చౌదరి, శంకర్ గౌడ్, రాంపురం రఫిక్, రమేష్ నాయుడు పాల్గొన్నారు.

# సిఎం జగన్ పాలనలో ప్రతి ఇంటికి లబ్ధి

**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :**

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంటికి లబ్ధి కల్గిందని క్రిష్ణగిరి ఎంపిపి డాక్టర్ కంగాటి వెంకట రామిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని చిట్యాల ,పెద్దొడ్డి గ్రామాలలో జడ్పిటీసీ సభ్యురాలు కె.యి సుభాషిణితో కలిసి ఇంటింటి ప్రచారం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ,జగనన్న ప్రభుత్వంలో గ్రామాలలో ఆరోగ్య కేంద్రాలు పాఠశాలల్లో మౌళిక వసతులు ఏర్పాటు చేసి వైద్యాన్ని ,విద్యను పల్లెలకు చేరువ చేశారని ఆయన అన్నారు. పత్తికొండ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న కంగాటి శ్రీదేవమ్మను,కర్నూలు ఎంపిగా పోటీ చేస్తున్న బి.వై రామయ్యను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆర్.బి వెంకట రాముడు,సొసైటీ చైర్మెన్ బ్రహ్మానంద రెడ్డి,పత్తికొండ మార్కెట్‌యార్డు ఉపాధ్యాక్షులు మాధవరావు,చిట్యాల గ్రామ నాయకులు నక్క రాముడు,తులసిగౌడు,బాలీశ్వరయ్య,పెద్దొడ్డి నాయకులు సురేషు,రాజు,గోవిందు ఇంకా పలువురు పాల్గొన్నారు.



## మాజీ సీఎంను కలిసిన ఏపీయూడబ్ల్యుజే జిల్లా నాయకులు



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఏపీయూ డబ్ల్యుజే జిల్లా కమిటీ నాయకులు కలిశారు. సోమవారం డోన్ పర్యటనలో ఉన్న చంద్రబాబు నాయుడును కలిసి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టులకు అక్రిడేషన్ ఇవ్వాలని, మూడు సెంట్ల స్థలంతోపాటు ఇంటి నిర్మాణానికి రూ.10లక్షలు రుణ సౌకర్యం కల్పించాలన్నారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులను పకడ్బందీగా అమలు చేయడంతోపాటు రూ.25లక్షల వరకు వైద్యం ఖర్చు కూడా పెంచాలన్నారు. ప్రమాద బీమా రూ.25లక్షలు అందేలా చూడాలన్నారు. దాడుల నివారణకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకోవాలన్నారు. రైల్వేలో జర్నలిస్టుల ప్రయాణ రాయితీని పునరుద్ధరించాలన్నారు. అక్రిడేషన్ కమిటీల్లో జర్నలిస్టు సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఇందుకు చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించి వారికి అన్ని రకాల వైద్య సదుపా యాలు, రాయితీలు కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు ఏపీయూడబ్ల్యుజే జిల్లా కమిటీ నాయకులు పాల్గొన్నారు.

### ఆవోపా సేవలకు మహిళా విభాగ్ వారికి

## బంగారు పథకంతో సత్కారం



**ఆదోని, మేజర్ న్యూస్:** ఆవోపా సేవలకు అనుగుణంగా మహిళా విభాగ్ వారికి బంగారు పతకంతో ఆదోని యూనిట్ అధ్యక్ష,కార్యదర్శులు వంకదారు మమతశ్రీ, సంగీత,బిందులను సత్కరించారని ఆవోపా పట్టణ అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్ గుప్తా పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2023-24 సంవత్సరాల్లో ఆవోపా వారు 78సంవత్సరాలు ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహించారని, 18 భారీ మెడకల్ క్యాంప్స్ చేపట్టారని, జనరల్ కేబుల్ చెకప్ క్యాంపులు నిర్వహించారన్నారు. సోమవారం కర్నూలులోని మౌర్య ఇన్ ఫంక్షన్‌హాలులో ఆవోపా ఆంధ్ర రాష్ట్ర నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారంలో ఏపి ఆవోపా గౌరవ అధ్యక్షులు టి.జి. వెంకటేష్ ఆధ్వర్యంలో ఏపి స్టేట్ మహిళా విభాగ్ ఛైర్మన్ అరవేటి నిర్మల చేతుల మీదుగా అవార్డు, బంగారు పతకం లభించిందని వంకదారు మమతాశ్రీ తెలిపారు.

### ఫ్యాన్ గుర్తుకు ఓటు వేద్దాం...

## పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుదాం



అమ్మను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్న కె.రామ్మోహన్‌రెడ్డి

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుదామని పత్తికొండ నియోజకవర్గ వైకాపా యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం నార్లాపురం, ఎన్.వెంకటాపురం, బొమ్మి రెడ్డిపల్లె గ్రామాలలో పత్తికొండ నియోజకవర్గ వైకాపా యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ గడిచిన ఐదేళ్ళ కాలంలో వైకాపా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి, పత్తికొండ నియోజకవర్గంలోని ప్రతి మండలంలో జరిగిన అభివృద్ధి పనుల గురించి యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అమ్మ కంగాటి శ్రీదేవమ్మను ఎమ్మెల్యేగా అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. తన తండ్రి కీశే. చెరుకులపాడు నారాయణ రెడ్డి కళలు గన్న ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడవాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి, సచివాలయాలు, గృహసారథుల కన్వీనర్ దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డి, జడ్పిటిసి సుంకన్న, గ్రామ సర్పంచ్ బి.కోటిరెడ్డి, గ్రామ వైకాపా నాయకులు మధుసూదన్‌రెడ్డి, చక్రపాణిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మండల వైకాపా నాయకులు శ్రీరామ్‌రెడ్డి, కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి, రామళ్ళకోట రాధాకృష్ణారెడ్డి, నర్సాపురం కృష్ణారెడ్డి, అనంతరెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

### - ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి



ఇంటింటికెళ్లి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్:** జగన్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి పేర్కొన్నారు. పత్తికొండ పట్టణంలోని రాజీవ్ నగర్, బండగేరి కాలనీలలో మాజీ ఎంపిపి నాగరత్నమ్మ, ఎంపిపి నారాయణదాస్, సర్పంచు కొమ్ము దీపిక, వైస్ సర్పంచు పల్లె కళావతితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికెళ్ళి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పారదర్శకత పాలన అందిస్తున్న జగన్‌ను మరోసారి సీఎంను చేయాలని కోరారు. ఎమ్మెల్యే, ఎంపిలుగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం : టి.జి భరత్



**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా తాము ముందుకు వెళతామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. నగరంలోని వెలుగు ఎమ్మార్పీఎస్ మరియు మహిళా భద్రత వ్యవస్థాపక అధ్యక్షుడు, వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణతో పాటు 45, 46వ వార్డులకు చెందిన మహిళలు టీడీపీలో చేరారు. అనంతరం 14వ వార్డుకు చెందిన యువకులు శ్రీనివాసులు, రాజేష్, మురళి, చైతన్య, చిత్తారి వీధికి చెందిన శ్రీదేవి, మణి, 12వ వార్డుకు చెందిన అఫ్రోజ్, మెహబూబ్ బాషా, తాహిద్, షాహిద్, ఆరిఫ్, 45వ వార్డుకు చెందిన యువకులు మహేష్ శంకర్, మని వైసీపీ నుండి, తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి టీజీ భరత్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ ఐదేళ్ల పాటు ప్రజలకు సరైన పరిపాలన అందలేదన్నారు. ప్రజల కష్టాలు తీరి సంక్షేమం, అభివృద్ధి అందాలంటే టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. చంద్రబాబు నాయుడును సీఎం చేసుకున్నప్పుడే ఏపీకి భవిష్యత్తు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. పేదలకు ఇళ్లు, ఇళ్ల పట్టాలు అందించిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. మళ్లీ అలాంటి పాలన రావాలంటే ప్రజలందరూ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఇక కర్నూల్లో ప్రజలకు మంచి చేసేందుకే తాను రాజకీయాల్లో ఉన్నట్లు టి.జి భరత్ తెలిపారు. తనకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని కోరుతున్నట్లు చెప్పారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ తన విజయం కోసం కృషి చేయాలన్నారు. ఆ తర్వాత ఐదేళ్ల పాటు ప్రజలకు మంచి పాలన అందించే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో టిడిపి నేతలు అబ్బాస్, రామాంజనేయులు, విజయలక్ష్మి, వెలుగు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రామంజి, జమ్మన్న, శివ, జనార్ధన్, సందీప్, శేఖర్, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి.. వైయస్ జగన్‌కు బుద్ధి చెప్పండి



**కోడుమూరు మేజర్ న్యూస్:** మే 13న జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని, ఓటర్లు సైకిల్ గుర్తుకు ఓట్లు వేయండి వైయస్ జగన్ కు తగిన బుద్ధి చెప్పండి అని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి అన్నారు. సోమవారం పట్టణంలోని శ్రీనివాస టాకీస్, మాల వీధి, శాంతినగర్, సంత మార్కెట్ లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ఓటర్లకు సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ, ఐదేళ్ల కాలంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ఓటర్లకు తెలుపుతూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడు ప్రజల ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి అవుతారని సూపర్ సిక్స్ పథకాలు ప్రజా మోదియోగం పొందాయని వారు తెలిపారు. యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ.3000 నిరుద్యోగ భృతిని, ప్రత్యేక రైతుకు 20వేల ఆర్థిక సహాయం అంద జేత, ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు అందజేయడం, స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేల రూపాయలు అకౌంటులకు జమ చేయడం, ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండలను ఉచితంగా అందజేస్తామని అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం టిడిపి చేపడు తుందని ఓటర్లను ఆకర్షించే విధంగా చెబుతూ చెబుతూ బొగ్గుల దస్తగిరి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అమ్మడగుంట్ల కృష్ణారెడ్డి, చెన్నారెడ్డి, స్థానిక నేతలు మల్లికార్జున గౌడ్, రాఘవేంద్ర గౌడ్, బడిసా గౌడ్, గోపాల్ నాయుడు, బలరాం నాయుడు, గిడ్డయ్య నాయుడు, భాస్కర్, శ్రీనివాసులు, కుమార్, శీలం కృష్ణ యాదవ్, నాగరాజు యాదవ్, డీలర్ నారాయణ ఎమ్మార్పీఎస్ నాయకులు నాగేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే పేదల అభివృద్ధి సాధ్యం : రమేష్ యాదవ్



ప్రజలకు ఓటును అభ్యర్థిస్తున్న రమేష్ యాదవ్

**ఆదోని, మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ పార్టీతోనే పేదల అభివృద్ధి సాధ్యమవుతుందని ఇండియా కూటమి అభ్యర్థి రమేష్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం సాదాపురం గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామంలో గడప గడపకెళ్ళి తమకు అవకాశం కల్పిస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తామని భరోసా ఇచ్చారు. ఆదోని నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న నేతలు మాత్రం పట్టణ, గ్రామాభివృద్ధి మరిచిపోయి సొంత సంపాదన కోసమే పాటు పడ్డారేతప్ప,ప్రజాభివృద్ధికి పాటు పడలేదని విమర్శించారు. బీసీ వర్గానికి చెందిన తనను ఆశీర్వాదించి ప్రజలు ఎన్నికల్లో గెలుపొందిస్తే గ్రామంలో తాగునీరు, మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కల్లుబావి రాజు, రామన్న యాదవ్, కాంగ్రెస్, సీపీఐ. సీపీఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అశ్రునయనాల మధ్య టిడిపి జిల్లా ఉపాధ్యక్షునికి అంతిమ వీడ్కోలు



**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** బేతంచర్ల పట్టణానికి చెందిన టిడిపి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు పోలూరు వెంకటేశ్వర రెడ్డి శనివారం గుండెపోటుతో హైదరాబాద్ లో మృతి చెందాడు. ఆయన భౌతికకాయనికి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, టిడిపి యువ నాయకురాలు కోట్ల చిత్రమ్మ, డోన్ టిడిపి అభ్యర్థి కేంద్రమాజి మంత్రివర్యులు కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి ధర్మవరం సుబ్బారెడ్డి, గౌరు వెంకటరెడ్డి ,కోట్ల రాఘవేంద్ర రెడ్డి,కోట్ల గిరిధర్ రెడ్డి, బుగ్గన సంజీవ రెడ్డి తదితరులు ఆయన భౌతికకాయనికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలూరు వెంకటేశ్వర రెడ్డి ఆకస్మిక మరణం పార్టీకి తీరనిలోటని, మండలంలో టిడిపి పార్టీకి, టిడిపి నాయకులకు కొండంత అండగా నిలుస్తూ కష్ట సమయంలో కూడా పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అలాంటి నాయకుడు మృతి దురదృష్టకరమని అన్నారు. భార్య పద్మావతి కుమారులు



పోలూరు కేదార్ నాథ్ చౌదరి, చైతన్య చౌదరిలతో పాటు సోదరులు పోలూరు శ్రీనివాసరెడ్డి,పోలూరు రాఘవ రెడ్డిలకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. అనంతరం మండల కన్వీనర్ ఉన్నాం ఎల్లా నాగయ్య, షెక్షవాలి చౌదరి,ఉన్నాం చంద్రశేఖర్, తిరుమలేష్ చౌదరి, బీమేశ్వర్ రెడ్డి, ముస్లిం మైనారిటీ నాయకులు జాకీరుల్లా బేగ్ లతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు ,కార్యకర్తలు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సోమవారం ఆయన భౌతికకాయాన్ని వందలాది మంది నాయకులు కార్యకర్తలు అశ్రునయనాల మధ్యన కన్నీటి వీడ్కోలు తో అంత్యక్రియలు నిర్వహించారు.

## 500 వాహనాలలో చంద్రబాబు సభకు తరలిన ప్యాపిలి టిడిపి నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** ప్రజాగళం భారీ సభకు సోమవారం ప్యాపిలి మండల నుండి డోన్ నియోజకవర్గ కేంద్రానికి దాదాపు 500 వాహనాలలో మండల తెలుగు తమ్ముళ్ళు తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, మాజీ ఎంపిపి తొప్పెల శ్రీనివాసులు, నడిగడ్డ నాగేంద్ర, గొల్ల రామ్మోహన్‌యాదవ్, ఖాజాపీరా, ఆర్.కిట్టు, గడ్డం అంకిరెడ్డి, బత్తుల రమేష్‌రెడ్డి, కొంగనపల్లి మధు, మల్లికార్జున, మామిళ్ళపల్లి మోహన్, శీను, నల్లమేకలపల్లె రాజశేఖర్, గుడిపాడు వెంకట్‌రెడ్డి, ఓబులేసు, పోతుదొడ్డి పుల్లారెడ్డి, ఏనుగుమర్రి రాము, పెద్దపూదిళ్ళ ప్రసాద్‌రెడ్డి, జక్కసానికుంట్ల ఆదిరెడ్డి, జయరాముడు, మోహన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓర్వకల్ మండల టీడీపీ నాయకులు వైసీపీలో చేరిక



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** పాణ్యం నియోజకవర్గ పరిధిలోని ఓర్వకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామంలోని 50 మంది తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు వారి కుటుంబాలు మన ప్రియతమ నాయకులు, పాణ్యం ఎమ్మెల్యే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులుకాటసాని రాంభూపాల్ రెడ్డి సమక్షంలో ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఎమ్మెల్యే ఒక్కొక్కరికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరం కలిసి కట్టుగా పనిచేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందాం అని అన్నారు. మైసూరా రెడ్డి,బోయ పుల్లయ్య, శివలింగం, నాగేంద్ర, రాజు, దస్తగిరి, శ్రీనివాసులు, రమణ, వెంకటేశ్వర్లు, సుబ్బారాయుడు, ఎల్లస్వామి, సూరి, శేఖర్, గంగన్న, గంగుల ఆదినారాయణ, గంగుల బత్తిన శ్రీనివాసులు, ఎల్ల శేషయ్య, మాలిక్ భాష, శేఖర్, వెంకట రమణ, దస్తగిరి తదితర 50 కుటుంబాలు ఈరోజు పార్టీ లో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నన్నూరు గ్రామ యువత టిడిపిలో చేరిక



**ఓర్వకల్లు మేజర్ న్యూస్:** ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామానికి చెందిన యువకులు 20 కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే పాణ్యం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరుచరితరెడ్డి సమక్షంలో వైసిపినీ వీడి సోమవారం తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వీరందరికీ గౌరుచరితరెడ్డి సాదరంగ ఆహ్వానించి టిడిపి కండువా వేశారు. ఇక్రంబేగ్, జలీల్‌షా, నవాజ్, కరీం, చాంద్, మాలిక్, ఫయాజ్, రఫీ, మొహమ్మద్, అక్బర్, అఫ్జల్ చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు విశ్వేశ్వర్‌రెడ్డి, షాంశుద్ధిన్, ఖాజమియా, సర్కార్, శేఖరప్ప, శేరు, సుధాకర్‌రెడ్డి, జనసేన నాయకుడు వేణు తదితరులు పాల్గొన్నారు.

## మే 1 నుంచి ఇంటర్ సప్లమెంటరీ ప్రాక్టికల్స్

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షలు 2024 మే1 నుంచి 4వ తేది వరకు నిర్వహిస్తునట్లు ఆర్ఐ ఓ గురువయ్య శెట్టి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. జనరల్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రభుత్వ జూనియర్ కళాశాల (టౌన్), కర్నూలు లో, ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు CP&M కోర్సు ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర), ఎమ్మిగనూర్ లో, ET కోర్సు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆలూరు లో మరియు మిగతా ఒకేషనల్ కోర్సులు అనగా A&T, OA, CSE, EET, MLT & MPHW(F) కళాశాల, బి.క్యాంప్, కర్నూలులో జరుగునన్నారు. కావున IPE March 2024 లో ప్రాక్టికల్ పరీక్షలలో ఫెయిల్ అయి పరీక్ష ఫీజు కట్టిన విద్యార్థులకు ప్రిన్సిపల్ లు Practical exams timings: 9 AM to 12, 2 PM to 5 PM వరకు ఉండునని తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన యువకులు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం 3, 4వవార్డులకు చెందిన యువకులు కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కె.బాబురావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బండిమెట్ట, చిత్తారివీధికి చెందిన యువకులు ఇలియాస్, దావూద్, అబ్దుల్లాతోపాటు మరో 100మంది యువకులు రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వెంకటరాముడు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి బాబురావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు అనంతరత్నం, లాజరస్, షేక్‌ఖాజాహుసేన్, ఖాద్రిపాష, అబ్దుల్‌హై పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన కర్నూలు అసెంబ్లీ ఆర్‌వో

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లను 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి భార్గవతేజ పరిశీలించారు. సోమవారం స్ట్రాంగ్‌ను తనిఖీ చేవారు. మే 2న జరుగబోయే ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు పొందుపరచిన రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షాకీర్‌హుసేన్, డీఈఈ రవిప్రకాష్‌నాయుడు, డీఈఈ గిరిరాజు, ఎస్ఈ ప్రవీణ్ పాల్గొన్నారు.

# మన్నె సుబ్బారెడ్డికి న్యాయం చేసే బాధ్యత నాది

### పార్టీ తరపున సుబ్బారెడ్డికి నేను అండగా నిలుస్తా... నారా చంద్రబాబునాయుడు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** డోన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కష్టకాలం ఉన్న సమయంలో ధర్మారం మన్నె సుబ్బారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్‌గా తన బాధ్యతలను ఎంతో మెరుగ్గా చేశారని, అలాంటి ధర్మారం మన్నె సుబ్బారెడ్డికి నేను పార్టీ తరపున అండగా ఉంటూ, సుబ్బారెడ్డి పార్టీ కోసం పడ్డ కష్టానికి గుర్తింపుగా నేను అండగా ఉండి మంచి గుర్తింపు ఇస్తానని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు భరోసా కల్పించారు. సోమవారం పట్టణంలోని గాంధీ సర్కిల్ నందు జరిగిన ప్రజాగళం కార్యక్రమానికి నారా చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ సుబ్బారెడ్డికి పార్టీ తరపున ఏ సమయంలోనైనా, ఏ క్షణంలోనైనా తాను అండగా ఉంటానని, వెన్నుదన్నుగా ఉండి తనకు సపోర్టుగా నిలుస్తానన్నారు. కోట్ల గెలిస్తే ధర్మారం మన్నె సుబ్బారెడ్డి గెలిచినట్లేనని, కొన్ని అనివార్య కారణాలతోనే కోట్లను డోన్ నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించాల్సి వచ్చిందన్నారు. కావున త్వరలో జరగబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని అధిక



ప్రజాగళంలో సుబ్బారెడ్డి గురించి ప్రస్తావిస్తున్న నారా చంద్రబాబునాయుడు

మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. చంద్రబాబునాయుడు ఇచ్చిన భరోసాకు మన్నె సుబ్బారెడ్డి అనుచరవర్గం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, ఎస్సి సెల్‌రాష్ట్ర అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, నంద్యాల జిల్లా బీసిసెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్త మల్లికార్జున, నియోజకవర్గ టిడిపి యువనేతలు ధర్మారం మన్నె గౌతమ్‌రెడ్డి, ధర్మారం మన్నె భరత్‌రెడ్డి, సీసంగుంతల బబ్లుయాదవ్, పార్థసారధిరెడ్డి(పార్థు), కేబుల్ మురళీ, బిఎడ్ భాష, ధర్మారం సుబ్బారెడ్డి అనుచరవర్గం పాల్గొన్నారు.

## పాణ్యంలో పలు మండలాలలో వైసీపీ నుండి టిడిపిలో చేరికలు

### సాదరంగా ఆహ్వానించిన గౌరు దంపతులు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** పాణ్యం నియోజకవర్గంలో పలు మండలాలలో భారీఎత్తున వైసీపీ నుండి టిడిపి పార్టీలో చేరారు. ఈ నేపథ్యంలో సోమవారం పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి గౌరుచరిత రెడ్డి వారిని సాదరంగా టీడీపీ కండువాతో ఆహ్వానించారు. ఓర్వకల్ మండలం,ఓర్వకల్ గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు బోయ రమేష్, బోయ స్వాములు,రాజేష్,అరవింద్, భానుప్రకాష్, ప్రతాప్, స్వాములు ఓర్వకల్ మండలం అధ్యక్షులు గోవింద్ రెడ్డి, మండలం టీడీపీ నాయకులు యేసుపు ఆధ్వర్యంలో టీడీపీ పాణ్యం అభ్యర్థి గౌరు చరితమ్మ టీడీపీ నాయకులు గౌరు వెంకట్ రెడ్డిలు వారికి టీడీపీ కండువా వేసి టీడీపీలోకి ఆహ్వానించారు. కల్లూరు అర్బన్, 35వ వార్డ్ భగవాన్‌నగర్, అయ్యప్ప నగర్‌కి చెందిన మహిళలు 50కుటుంబాలు గౌరు చట్టా రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వీరందరికీ చరితమ్మ టిడిపి కండువాలు కప్పి ఆహ్వానించి శు భాకాంక్షలు తెలియచేశారు. పార్టీలో చేరిన వారు బాలమ్మ, సంజమ్మ, నారాయణమ్మ, లత, అలివేలమ్మ, చిట్టెమ్మ, ఈరమ్మ, దస్తగిరమ్మ, ఎల్లమ్మ, గంగమ్మ, జామృద్ బీ, ముంతాజ్, ఖరుణ్ బీలు ఉన్నారు. అనంతరం గౌరు దంపతులు మాట్లాడుతూ టీడీపీ ఆధ్వర్యంలోనే పాణ్యం నియోజకవర్గం, మండలాలలో అభివృద్ధి జరిగిందన్నారు. ఓర్వకల్ మండలం పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు.

తెలుగుదేశం పార్టీ గెలుపుకు అందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు రాములమ్మ, గ్రామనాయకులు విశ్వేశ్వర్ రెడ్డి, షాంశుద్ధిన్, ఖాజమియా, సర్కార్, శేఖరప్ప, శేరు, సుధాకర్ రెడ్డి, జనసేన నాయకులు వేణు, రామభూపాల్‌రెడ్డి, శ్రీరాములు, లక్ష్మికాంతరెడ్డి శోభన్, రాజు సంజీవ, సంపత్, అమృత తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సంక్షేమ పాలనను తెచ్చుకుందాం

### కాటసాని ఉమామహేశ్వరమ్మ

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** సంక్షేమ పథకాలతో పేదలకు అండగ నిలిచిన జగనన్న పాలనను తిరిగి తెచ్చుకుందామని ఎమ్మెల్యే కాటసాని సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ ఓటర్లను కోరారు. సోమవారం మండల పరిధిలోని కొమరోలు గ్రామంలో ఇంటింటికి



వెళ్లి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డికి ఓటు వేయమని ప్రజలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం 58 నెలల కాలంలో చేపట్టిన సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట కోసం ఏ విధంగా నిలబడతారో ప్రజలకు తెలియజేస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు ఎవరన్నది గుర్తించి మే 13వ తేదీన జరగబోయే ఎన్నికలలో ఎంపీగా పోచ బ్రహ్మానంద రెడ్డిని ఎమ్మెల్యేగా కాటసాని రాంభూపాల్ రెడ్డికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి జడ్పిటిసి రంగనాథ్ గౌడ్ సచివాలయాల జెసిఎస్ కన్వీనర్ లోటరీ భాష, హుస్సేనాపురం సింగల్ విండో చైర్మన్ నాగ తిరుపాలు సర్పంచ్ రామచంద్రుడు మాజీ సర్పంచ్ నాగ శేషులు భగవంతు రెడ్డి, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## సమాజ సేవే తమ కర్తవ్యం : రాఘవరెడ్డి

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మా తండ్రి గుణంపల్లి పుల్లారెడ్డి బాటలో పయనిస్తూ సమాజానికి సేవ చేయటమే తమ కర్తవ్యమని, ప్రతిభకు ఎప్పుడూ ప్రోత్సాహం ఉంటుందని జి. పుల్లారెడ్డి చారిటీస్ మేనేజింగ్ ట్రస్టీ¼ G.రాఘవరెడ్డి తెలిపారు. సోమవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఉపకారవేతనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, కర్నూలు వైద్యకళాశాల గ్యాస్ట్రో యెంటరాలజిస్ట్ విభాగాధిపతి, సూపరింటెండెంట్ Dr.వల్లూరు వెంకటరంగారెడ్డి విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల స్థాపకులైన జి.పుల్లారెడ్డి సేవలు అజరామరమని, విద్యా సంస్థలు నెలకొల్పటంలో, సమాజానికి సేవ చేయటంలో ఆయన కృషి చాలా ఉందన్నారు. దానగుణం ఆయన కర్ణుడి వంటి వారని కీర్తించారు. ఈ సందర్భంగా శ్రీ.రాఘవరెడ్డి మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా లబ్ధిపొందిన విద్యార్థులు సమాజానికి ఉపయోగపడాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ఉపకార వేతనాలు



అందజేశారు. జి పుల్లా రెడ్డి చారిటీస్ ట్రస్ట్‌ని స్థాపించిన సంవత్సరం 1977 స0. నుండి నేటి వరకు 2,457 విద్యార్థులకు రూ.5,42,35,500 మొత్తాన్ని ఉపకర వేతనంగా ఇవ్వటం జరిగింది. పి.సుబ్బారెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ట్రస్టీ జి.ఏకాంబరరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డా.బి.శ్రీనివాస్‌రెడ్డి, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# విజన్ ఉన్న నేత జగన్ : శిల్పారెడ్డి



వైసీపీ మ్యానిఫెస్టోను వివరిస్తున్న శిల్పారెడ్డి



మాట్లాడుతున్న శిల్పా మోహన్‌రెడ్డి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర భవిష్యత్తు కోసం విజన్ ఉన్న నేత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే సోదరి శిల్పారెడ్డి అన్నారు. గొప్ప విజన్‌ను ఆశించి మ్యానిఫెస్టోను విడుదల చేశారన్నారు. సోమవారం సాయంత్రం ఆమె నంద్యాల మండలం బిళ్ళలాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ రవణమ్మ, ఎంపీటీసీ రామలక్ష్మమ్మల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో వైసీపీ మ్యానిఫెస్టోను వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేద ప్రజలు లబ్ది పొందాలంటే వైసీపీ అధికారంలోకి రావాలన్నారు. అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని పథకాలను రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, శ్రీరాములు, చిన్న రామకృష్ణారెడ్డి, దేవేంద్రుడు, శ్రీనివాసరెడ్డి, రంగయ్య, వెంకట సుబ్బయ్య, మద్దిలేటి, శంకర్‌రెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**సమర్థవంతమైన నేత జగన్ : మాజీ మంత్రి**

రాష్ట్రాన్ని సమర్థవంతంగా పాలించే నేత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి అన్నారు. వైసీపీ మ్యానిఫెస్టో ఆకర్షించి తెలుగుదేశం నేతలు, నాయకులు, కార్యకర్తలు వైసీపీలో చేరుతున్నారన్నారు. సోమవారం నంద్యాల పట్టణం గోపాల్ నగర్, దేవనగర్‌కు చెందిన 200 మంది యువకులు దాదాబాయ్, మార్కెట్ కలాం, అడ్వకేట్ బొల్లెద్దుల రవికుమార్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి సమక్ష్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. రాష్ట్రాన్ని సమర్థవంతంగా నడిపిస్తున్న యువ సిఎం జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు, నంద్యాల యువ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు ఆకర్షితులైన యువత పెద్ద ఎత్తున టీడీపీని వీడి వైసీపీలో చేరడం శుభ పరిణామమని అన్నారు. యువతకు మార్గదర్శకంగా ఉన్న వైఎస్సార్‌సీపీని రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. పార్టీలో చేరిన వారిలో బబ్లు, అల్తాఫ్, చందు, షఫీ, మహేష్, అభి, కేశవ్, శ్రీనాథ్, వినోద్, జాకీర్, హరి, బాబు, సాయి, వెంకట్, రాజు, యువత ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి

## బి.నీలకంఠప్ప తొలగింపు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, ఆదోని కాంగ్రెస్ నాయకుడు బి.నీలకంఠప్పను పార్టీ నుంచి తొలగించినట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బాబురావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నీలకంఠప్ప క్రమశిక్షణ ఉల్లంఘించి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలారెడ్డి ఆదేశాల మేరకు పాఈర్ట నుంచి తొలగించినట్లు ఆయన తెలిపారు. నీలకంఠప్పకు కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ శ్రేణులు గుర్తించాలన్నారు.

## పేదలకు, మహిళలకు అండగా చంద్రబాబు



అరికెర తండాలో ప్రచారం నిర్వహిస్తున్న వీరభద్రగౌడ్

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో పేదలకు, మహిళలకు అండగా చంద్రబాబు నిలుస్తారని వారి సంక్షేమమే తన సంక్షేమంగా పథకాలు ప్రవేశ పెట్టారని ప్రతి ఇంట్లో మహిళకు నెలకు రూ.1500, ఉచిత బస్సు ప్రయాణం,అమ్మకు వందనం లాంటి ఎన్నో పథకాలు అందించారని అన్నారు.గతంలో టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో మహిళలకు పసుపు,కుంకుమ అందించారని గుర్తు చేశారు.పొదుపు సంఘాలు ఏర్పాటు చేసింది చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి మనేకుర్తి రాజశేఖర్, నారాయణరెడ్డి, రామకృష్ణ,వన్నూర్ వలి,కేసన్న,నాగరాజు,వెంకటేష్ నాయక్,భీమా నాయక్ లు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడికి మతి భ్రమించింది



సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ నాయకులు ఏకాంబరరెడ్డి

**కౌతాళం, మేజర్‌న్యూస్:** కౌతాళంలో ఆదివారం మాజీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు చేపట్టిన ప్రజాగళం కార్యక్రమంలో చంద్రబాబునాయుడు మతి భ్రమించి మాట్లాడాడని, వాస్తవాలు ఏమిటో తెలుసుకొని మాట్లాడాలని వైసీపీ నాయకులు ఏకాంబరరెడ్డి సూచించారు. ఈ మేరకు సోమవారం స్థానిక పార్టీ కార్యాయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బాబు నిన్ను ఎవరూ నమ్మరు, నీవు చేపట్టిన ప్రజాగళం కార్యక్రమం అట్టర్ ఫ్లాఫ్ అయ్యిందని ఎద్దేవా చేశారు. కౌతాళంలో ఏర్పాటు చేసింది ప్రజాగళం ప్రచార కార్యక్రమం కాదని అబద్ధాల ప్రచార కార్యక్రమని చెప్పారు. పెట్రోల్, డీజిల్ నిత్యావసరాల ధరలు పెరిగాయా లేదా తమ్ముళ్లు అని ఇక్కడకు వచ్చి అడుగుతున్నారు. అసలు పెట్రోల్, డీజి ధరలు కేంద్రం చేతుల్లో ఉంటాయన్న విషయం మీకు తెలియదా అని ప్రశ్నించారు. అధికార దాహం కోసం చంద్రబాబునాయుడు వెంపర్లాడుతున్నారని, ప్రజలు ఈ ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధి చెబుతారన్నారు. వైసీపీ హయాంలోనే అభివృద్ధి సాధ్య పడిందని, ప్రజలు వైసీపీ పార్టీకే మద్దతు తెలుపుతున్నారన్నారు. మరోసారి మంత్రాలయంలో వైసీపీ జెండాను ఎగరవేస్తామని, నాలుగోసారి ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో బాలనాగిరెడ్డిని గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద ఆచారి, లక్ష్మిరెడ్డి, మహేంద్రరెడ్డి, వెంకటరామిరెడ్డి, బసవప్రభు, సమ్మద్, చౌదరిబసవరాజు, వడ్డే రాముడు, మర్రేగౌడ్, రామకృష్ణ, వీరేష్, ఖాదర్‌లింగ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా ఓటర్ల వైపు నాయకుల చూపు

- పతుల కోసం ఎన్నికల ప్రచార బరిలో అభ్యర్థుల సతులు
- నియోజకవర్గంలో లక్షా మూడు వందల మహిళా ఓటర్లు
- సంక్షేమ పథకాల లబ్ధిపై మహిళా ఓటర్లతో ప్రత్యేక సమావేశాలు
- శ్రీశైలం నియోజకవర్గంలో దూసుకుపోతున్న ఇరు పార్టీ కుటుంబ మహిళలు
- వైసీపీ మ్యానిఫెస్టోతో శిల్పా కుటుంబసభ్యులు ప్రచారం
- మైనారిటీ మహిళలతో బుడ్డా శైలజమ్మ సమావేశాలు

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** ప్రస్తుత సాధారణ ఎన్నికలలో శ్రీశైల నియోజకవర్గంలో గెలుపుల కోసం ఇరు పార్టీలకు చెందిన అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నడుస్తుంది. నియోజకవర్గంలో గెలుపుపై బుడ్డా వర్గం, ఇటు శిల్పా వర్గం నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. తమ పార్టీ అభ్యర్థులకే శ్రీశైల భ్రమరాంబికా ఆశీస్సులు లభిస్తాయని నాయకులు, కార్యకర్తలు పార్టి అభ్యర్థుల అభిమానులు ఆశిస్తున్నారు. తమ గెలుపు కోసం అభ్యర్థులు శిల్పా చక్రపాణిరెడ్డ, బుడ్డా రాజశేఖర్‌రెడ్డిలు శాయ శక్తులను ఒడ్డుతున్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో విజయం సాధించాలంటే ముఖ్యంగా మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకోవాలని తద్వారా గెలుపపై ఆశలు పెట్టుకోవచ్చునని భావిస్తున్నారు. ముఖ్యంగా శ్రీశైలం నియోజకవర్గంలో ఆత్మకూరు, బండి ఆత్మకూరు, వెలుగోడు, మహానంది మండలాలలో మహిళా ఓటర్లు అధికంగా ఉండడంతో ఇరు పార్టీల నాయకులు చూపు మహిళా ఓటర్లపై పడింది. ఇందు కోసం గత వారం రోజుల నుండి వైసీపీ, టీడీపీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలోకి తమ కుటుంబ మహిళా సభ్యులను ప్రచార బరిలో నిలిపారు. శ్రీశైలం నియోజక వర్గంలో మొత్తం లక్షా తొంబై ఆరు వేలకుపైగా ఓటర్లు ఉండగా అందులో మహిళా ఓటర్లు లక్షా మూడు వందలు. ఆత్మకూరు పరిధిలో దాదాపు ముప్పైరెండు



వైసీపీ ఎన్నికల ప్రచారంలో శిల్పా భార్య భాగ్యలక్ష్మి

వేలకు పైగా మహిళా ఓటర్లు, వెలుగోడులో ఇరవైఒకటి వేల మహిళా ఓటర్లు, బండిఆత్మకూరు మండలంలో పంతొమ్మిది వేల మహిళా ఓటుర్ల, మహానంది మండలంలో పదిహేను వేల మహిళా ఓటర్లు ఉన్నారు. శ్రీశైలంలో పదకొండు వేల మహిళా ఓటర్లు ఉన్నారు. మహిళా ఓట్లను ప్రభావితం చేస్తే తమ గెలుపు నల్లేరుపైన నడక అన్నట్లు ప్రధాన పార్టి నాయకులు క్షేత్రస్థాయిలో తమ మహిళా కుటుంబ సభ్యులతో ఎన్నికల ప్రచారాన్ని హోరాహోరిగా చేపడుతున్నారు. గత వారం రోజుల నుండి ఆత్మకూరు పట్టణంలో వైసీపీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి గెలుపుకోసం ఆయన భార్య భాగ్యలక్ష్మి, కూతురు శిల్పా శ్వేత, కోడలు మన్వితరెడ్డిలు పట్టణ కేంద్రాలలో మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. వైసీపీ పార్టి ప్రకటించిన నూతన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ వైసీపీ ప్రభుత్వం వల్ల మహిళల అభివృద్ధి, సంక్షేమం తెలుపుతూ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డికి కుటుంబ సబ్యులు ఓటర్ల మద్దతును కూడగడుతున్నారు. ప్రతిరోజు ఉదయం ఆత్మకూరు మునిసిపాలిటీతో పాటు శ్రీశైలం, వెలుగోడు పట్టణాలలో వైసీపీ మ్యానిఫెస్టోతో కుటుంబ సభ్యుల ప్రచారాలు కాలనీల వెంట మిన్నంటాయి. మైనారిటీ మహిళలతో పాటు యువకులు జగన్ తీసుకొచ్చిన మ్యానిఫెస్టో వల్ల లబ్ది పొందుతారని రాష్ట్రంలో మళ్లీ సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టేలా మహిళా ఓటర్లు అండగా నిలవాలని కోరుతున్నారు. ఇంకోవైపు టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి గెలుపు కోసం భార్య బుడ్డా శైలజమ్మతో పాటు కుమార్తె మేఘనారెడ్డిలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బుడ్డా సొంత మండలం వెలుగోడులో మైనారిటీ మహిళలతో బుడ్డా శైలజమ్మ సమవేశాలు నిర్వహిస్తూ దూసుకు వెళుతున్నారు. వెలుగోడు పట్టణ నాయకులతో కలిసి పట్టణంలోని మహిళలతో ముఖ్యంగా మైనారిటీ మహిళలు యువతతో సమావేశాలు చేస్తూ బుడ్డా గెలుపుకోసం చెమటోడుస్తున్నారు. టీడీపీ మినీ మ్యానిఫెస్టో వల్ల మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం, 18 సంవత్సరాలు దాటిన వారికి ప్రతి నెల పదిహేను వందల రూపాయలు, వారి ఖాతాలలో జమ చేస్తారని వివరిస్తున్నారు. సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లతో పాటు నిరుద్యోగులకు ప్రతి నెల 3000 రూపాయల నిరుద్యోగభృతితో పాటు సంక్షేమ పాలన, రాష్ట్ర అభివృద్ధి టీడీపీ పార్టితో జరుగుతుందని మహిళా ఓటర్లకు తెలియజేస్తున్నారు. నియోజకవర్గంలో బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, రైతులకు కష్టం వచ్చినా, గ్రామాలలో సమస్యలు వచ్చినా అండగా ఉండడంతో పాటు నియోజకవర్గాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తారని చెబుతూమహిళా ఓటర్ల మద్దతును కూడగడుతున్నారు. అలాగే బుడ్డా కూతరు సున్నిపెంట గ్రామాలలో జోరుగా ప్రచారం చేస్తూ తండ్రి గెలుపు కోసం తాపత్రయపడుతుంది. మరో రెండు వారాల్లోజరగబోయే సాధారణ ఎన్నికల్లో మహిళా ఓట్లతో పాటు నియోజకవర్గ ప్రజలు ఏ పార్టికి అండగా నిలబడతారో శ్రీశైలం భ్రమరాంబికా దేవి ఆశీస్సులు ఏ పార్టి నాయకుడికి లబిస్తాయో వేచిచూడాలి మరి.





టీడీపీ ప్రచారంలో బుడ్డా రాజశేఖర్‌రెడ్డి భార్య బుడ్డా శైలజమ్మ

## నియోజకవర్గ అభివృద్ధే నా తండ్రి బుగ్గన లక్ష్యం

### నియోజకవర్గ వైకాపా యువనేత బుగ్గన అర్జున్‌రెడ్డి



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని మహిళలను కోరుతున్న అర్జున్‌రెడ్డి

**డోన్, మేజర్‌న్యూస్ :** గతంలో ఎన్నడూ చూడని, ఎవ్వరు చేయని, భవిష్యత్తులో ఎవ్వరికి సాధ్యం కాని అభివృద్ధి తన తండ్రి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చేశారని, నియోజకవర్గ అభివృద్ధే బుగ్గన లక్ష్యమని నియోజకవర్గ వైకాపా యువనేత బుగ్గన అర్జున్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కామగానికుంట్ల, సోమాపురం, ఎర్రగుంట్ల గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలకు ఎన్నికల ప్రచారానికి వచ్చిన బుగ్గన అర్జున్‌రెడ్డికి గ్రామాల ప్రజలు పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గడపగడపకు తిరుగుతూ వైయస్‌ఆర్‌సిపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించి, మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి మీట్ కార్పోరేషన్ చైర్మన్ ఎం.శ్రీరాములు, ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, జడ్పిటిసి బద్దల రాజ్‌కుమార్, మండల వైకాపా అధ్యక్షులు టి.రామచంద్రుడు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాలుగోసారి అఖండ మెజార్టీతో గెలిపించండి

### – మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధి వైసీపీ హయాంలోనే సాధ్యపడింది
### – ఎమ్మెల్యే కుమార్తె, కోడలు



ప్రచారంలో ఓటర్లను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కుమార్తె, కోడలు

**కౌతాళం, మేజర్‌న్యూస్:** నాలుగోసారి అఖండ మెజార్టీతో ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే కుమార్తె ప్రియాంకమ్మ, యువ నాయకులు ప్రదీప్‌రెడ్డి సతీమణి అనూశమ్మ ఓటర్లను కోరారు. ఈ మేరకు సోమవారం మండలంలోని బదినేహాల్ గ్రాంలో వైసీపీ నాయకులు రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి గడప వద్దకు వెళ్లి ఎమ్మెల్యే చేసిన సేవలు, వైసీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై వివరించారు. మరోసారి వైసీపీ పార్టీకే ప్రజలు పట్టం కట్టాలని కోరారు. మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధి వైసీపీ హయాంలోనే సాధ్యపడిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌతాళం మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద ఆచారి, సర్పంచ్ పాల్‌దినకర్, ఉప సర్పంచ్ సక్రి తిక్కయ్య, హైస్కూల్ చైర్మన్ వడ్డే రాము, మాజీ ఎంపీటీసీ చౌద్రిబసవ, మండల నాయకులు సమ్మద్, వెంకోబా, రామకృష్ణ, వడ్డే ఉసేని, దేశాయ్‌స్వామి, కారు డ్రైవర్ ప్రహ్లాద, యల్లప్ప, ఎన్‌టీఆర్ నగర్ బాషా, కార్యకర్తలు జిలాన్, రామకృష్ణ, సిద్ధ, సోషల్ మీడియా ఇన్‌చార్జి ఖాదర్‌లింగ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న వెంటే జనం.. అదే ప్రభంజనం...

### వాడవాడలా జగనన్న అభిమానులే
### జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలి



ప్రచారంలో వైసిపి ఇంచార్జ్ విరుపాక్షి



విరుపాక్షికి మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో వైఎస్ జగనన్న ను మళ్లీ ముఖ్యమంత్రి గా చేసేవరకు ప్రతి వైసీపీ కార్యకర్త నిద్రపోదని వాడ వాడలా జగనన్న అభిమానుల ఉన్నారని అందరినోట జగనన్న మాట అని ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి అన్నారు.సోమవారం హాలహర్వి మండలంలోని బెవినేహల్,సాకిబండ,శ్రీధర్ హాల్ గ్రామాల్లో మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్,వైకుంఠం మల్లికార్జున, సురేంద్రరెడ్డి, శశికలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగనన్న సంక్షేమ పథకాలతో నియోజకవర్గంలో 2లక్షల మందికి లబ్ది చేకూరిందని అన్నారు. అక్క, చెల్లెమ్మలకు చేయూత, ఆసరా, అమ్మ ఒడి, వాహణమిత్ర, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలు అందించారని అన్నారు.వచ్చే ఎన్నికల్లో 175 సీట్లు వైసీపీ స్వాధీనం చేసుకుంటుందని అన్నారు.ఆలూరు నియోజకవర్గంలో అన్ని మండలాల్లో వృద్ధులకు, వితంతులకు ఒకటో తేదీ పెన్షన్ అందకుండా చేశారని అన్నారు.రాష్ట్ర ప్రజల శాపాలు చంద్రబాబుకు తగలక తప్పవని అన్నారు. గ్రామ అభివృద్ధికి వైసిపి బాటలు వేసిందని అన్నారు. యువతకు విద్యా దీవెన,వసతి దీవెనతో పాటు ఎన్నో ఉద్యోగాలు కల్పించారని అన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా 3లక్షల ఉద్యోగాలు కల్పించారని అన్నారు.ప్రజలు ఆలోచించి వైసిపి ని ఆదరించాలని ఫ్యాన్ గుర్తుకు ఓటయ్యాలని జగనన్న ను సీఎంగా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మారయ్య, రామిరెడ్డి, జనార్ధన్‌నాయుడు, హార్దగేరి శీనప్ప, తిప్పా రెడ్డి, రాఘవేంద్రరెడ్డి, మల్లికార్జున, నాగేష్, ఎంపీటీసీ గోపాల్, బసవరాజు, రంజిత్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఉలిందకొండలో వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఇంటింటి ప్రచారం



**కల్లూరు మేజర్ న్యూస్ :** కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానందరెడ్డి, సోమవారం ఇంటింటి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కాటసాని రాంభూపాల్ రెడ్డి, పోచ బ్రహ్మానంద రెడ్డి, మాట్లాడుతూ యువతీ,యువకులు ఉన్నత విద్యా అభ్యసించడానికి జగనన్న అందించిన విద్యాదీవెన, వసతిదీవెన, ఫీజు రియంబర్స్మెంట్ పథకాలు మీకు ఎంతో తోడ్పడ్డాయని అన్నారు.ఈ పథకాలు ఇలాగే కొనసాగాలి అంటే జగనన్నకి మళ్లీ ఓటు వేసి,వేయించి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఉలెందకొండ రమణారెడ్డి, గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



### వైసీపీ అరాచకాలను
## ఓటుతో తరిమి వేయండి

- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరుచరితరెడ్డి
- టీడీపీ హయాంలోనే ఓర్వకల్లును పరిశ్రమల కేంద్రంగా గుర్తింపు
- చంద్రబాబుతోనే నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు
- హుస్సేనాపురం గ్రామంలో ఘనస్వాగతం పలికిన టీడీపీ నాయకులు



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** వైసీపీ అరాచకాలను ఓటుతో తరిమివేయాలని టిడిపి అభ్యర్థి పాణ్యం ఇంచార్జ్ గౌరీ చరితారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పాలకొలను చింతల పల్లె హెచ్ కొట్టాల హుస్సేనాపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాలకొలను హుస్సేనాపురం గ్రామలలో టీడీపీ నాయకులు గజమాలలతో ఘన స్వాగతం పలికారు ఈ ప్రచారంలో పాణ్యం టిడిపి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే గౌరీ చరిత రెడ్డి నంద్యాల జిల్లా అధ్యక్షుడు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మల్లెల రాజశేఖర్ ప్రజలతో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం టిడిపి ఏర్పడిందని రాష్ట్రంలో వైసిపి అరాచక పాలనను రానున్న ఎన్నికల్లో ఓటుతో ప్రజలు అంతమొందించాలని, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏపీఐసీలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం ఇప్పిస్తామని, చంద్రబాబు హయాంలోనే ఓర్వకల్లును పరిశ్రమల హబ్బుగా గుర్తించి పరిశ్రమలు తీసుకొచ్చారని చంద్రబాబు మళ్ళీ అధికారంలోకి వస్తేనే పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, ఏపీలో సంక్షేమం అభివృద్ధి సాధ్యమవుతుందని, అన్నారు.వైసీపీ నాయకులు భూములు కనపడితే కబ్జాలు చేస్తారని, బీసీ ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ల నిర్వీరం చేశారని మైనార్టీలకు రంజాన్ తోఫా ఇవ్వడం లేదని అభివృద్ధికి టిడిపి ముందుంటుందని నాడు అభివృద్ధి సంక్షేమం రెండింటిని సమన్వయ పరుచుకుంటూ



పరిపాలన సాగించిన పరిపాలన అధ్యక్షులు చంద్రబాబు అని గుర్తు చేశారు, వైకాపా వైపల్యాలను ప్రతి కార్యకర్త ఇంటింటికి చేరవేసి నవ్యాంధ్రప్రదేశ్ పునర్ నిర్మించడం కోసం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తల్లికి వందనం పథకంలో భాగంగా ఒక ఇంట్లో ఎంతమంది ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి 15000 ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆడబిడ్డ నిధి కింద 15 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు 1500, దీపం పేరుతో ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న చరితమ్మ అనే నన్ను నంద్యాల ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి కీ రెండు ఓట్లు సైకిల్ పై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోవిందరెడ్డి నంద్యాల



జిల్లా ఉపాధ్య క్షుడు మోహన్ రెడ్డి సర్పంచులు చదువుల సుజాతమ్మ , వెంకటరమణ చంద్ర గోవర్ధనమ్మ, టిడిపి నాయకులు నన్నూరు విశ్వేశ్వర్ రెడ్డి మాజీ ఎంపీపీ లక్ష్మణరావు సుధాకర్ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి మహబూబ్ బాషా చంద్ర పెద్ద స్వామి సుధాకర్ కేవీ మధు బజారు రామ గోవిందు అన్వర్ భాష,పెద్ద గిడ్డయ్య , వివిధ గ్రామాలకు చెందిన టిడిపి, జనసేన బిజెపి



నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఫించన్ డబ్బు ఖాతాకు జమ


మాట్లాడుతున్న యంపిడిఓ

**దేవనకొండ మేజర్ న్యూస్**

అర్హులైన ఫించన్ దారుల డబ్బు తమ ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని ఇన్చార్జ్ యంపిడిఓ ఇద్రూప్ భాష తెలిపారు.సోమవారం ఆయన స్థానిక యంపిడిఓ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మే నెలకు సంబంధించిన ఫించన్ డబ్బులు గురించి ఎవరు ఎటువంటి అపోహలు చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం వారి బ్యాంకు ఖాతాకు జమ చేయడం జరుగుతుందని మరియు పూర్తిగా అంగవైకల్యం కలిగిన వారికి సచివాలయ సిబ్బంది ద్వారా నేరుగా అందించడం జరుగుతుందన్నారు.కాబట్టి ఈ విషయాన్ని ఆయా గ్రామాల ఫించన్ దారులకు తెలియజేయాలని కోరారు.కొన్ని అనివార్య కారణాల చేత పించన్ అందని వారు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## సంక్షేమ పథకాలు జగనన్నతోనే సాధ్యం


పథకాల గురించి వివరిస్తున్న వైకాపా నాయకులు

**దేవనకొండ మేజర్ న్యూస్**

ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలంటే అది కేవలం వైకాపా అధినేత జగన్నతోనే సాధ్యమని వైకాపా అభ్యర్థి విరుపాక్షి సోదరుడు వెంకటేశ్ అన్నారు.మండల పరిధిలోని మాచాపురం,నెల్లిబండ,బండగట్టు గ్రామాలలో మండల కన్వీనర్ తపాలా శ్రీనివాసులు, పాలకుర్తి హర్షవర్ధన్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డితో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గడప గడపకు తిరుగుతూ జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు సూపర్ సిక్స్ పతకాల పేరుతో మరోసారి మనల్ని మోసం చేయడానికి సిద్ధమయ్యారు.కాబట్టి అయన మాటలు నమ్మకుండా ఓటుతోనే వారికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి,ప్రేమనాథ్ రెడ్డి,మద్దికెర అంజి,కందనాతి కేశన్న,వెలమకూరు ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు అండగా సూపర్ సిక్స్ పథకాలు

**దేవనకొండ మేజర్ న్యూస్**

రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొనే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను తీసుకురావడం జరిగిందని టిడిపి అభ్యర్థి వీరభద్ర గౌడ కుమారుడు గిరి మల్లేశ్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని అలారుదిన్నె,కూకటికొండ,వెలమకూరు తదితర గ్రామాలలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బొజ్జమ్మ,మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు పేరుతో నవ మోసాలు చేసి పాలన సాగించారని ఐదేళ్ల కాలంలోనే ఆయన పాలనతో రాష్ట్ర ప్రజలు విసుగు చెందారని మండి పడ్డారు.టిడిపి అధినేత అన్ని వర్గాల వారికి అండగా ఉంటూ వారి సంతోషమే ధ్యేయంగా సూపర్ సిక్స్ పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు.కాబట్టి ప్రతి ఒక్కరు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని మన భవిష్యత్తు మన చేతిలోనే ఉందని సూచించారు.రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు రామారావు నాయుడు,బడిగింజల రంగన్న,మల్లయ్య, మల్లికార్జున గౌడ్,ఆకుల వీరేశ్,మలకన్న, రాజగోపాల్ గౌడ్,రాజాసాహెబ్,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారంతో టిడిపి నాయకులు

# పుణ్యక్షేత్రం మంత్రాలయంలో జఠిలమౌతున్న ట్రాఫిక్ సమస్యలు

-పార్కింగు ఫీజు చెల్లించిన వాహనాలు సైతం రోడ్లపైనే నిలుపుదల
-ట్రాఫిక్ సమస్యలు పట్టించుకోకుండా నిద్రావస్థలో పోలీసు అధికారులు

**మంత్రాలయం మేజరున్యూస్:**

మంత్రాలయం పేరుకు మాత్రమే అంతర్జాతీయ పుణ్యక్షేత్రం. ఈక్షేత్రంలో సజీవంగా బృందావనప్రవేశం చేసి నేటికీ భజించిన వారికి కల్పవృక్షంగా, నమ్మిన వారికి కామధేనువుగా భక్తులకు కామితార్థములను ప్రసాదించు జగద్గురువులు శ్రీరాఘవేంద్ర స్వామిని దర్శించుకొనేందుకు ప్రతిరోజూ తండోపతండాలు భక్తులు దేశ, విదేశాల నుంచి తరలి వస్తుండటవల్ల ఈక్షేత్రం నిర ంతరం భక్తులతో సందడిగా ఉంటుంది. స్వామిదర్శనానికి వచ్చే భక్తుల వాహనాలు నిలుపుకొనేందుకు శ్రీమఠం పాపింగు కాంప్లెక్సు వెనుక భాగంలోని స్థలంలో విశాలమైన పార్కింగు స్థలం ఏర్పాటు చేసింది శ్రీమఠం యాజమాన్యం. దూరప్రాంతాలనుంచి వచ్చే భక్తుల వాహనాలకు శ్రీమఠం యాజమాన్యం ఆదేశాలతో శ్రీమఠం సిబ్బంది పార్కింగు ఫీజు వసూలు చేస్తోంది తప్ప ఆ వాహనాలను పార్కింగు స్థలంలోకి పంపేయత్నం సిబ్బంది చేయడంలేదు. ఈకారణంగా పార్కింగు ఫీజు చెల్లించిన భక్తులు తమ వాహనాలను రోడ్డుపైనే సెంట్రల్ డివైడరుకు ఇరువైపులా పార్కు చేయడం జరుగుతోంది. మంత్రాలయంలో రోజురోజుకూ అధికమౌతున్న ట్రాఫిక్ సమస్యలను సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు సర్వత్రా వ్యక్తమౌతున్నాయి. శ్రీమఠానికి చెందిన సెక్యూరిటీ సిబ్బంది వాహనాల యజమానులనుంచి పార్కింగు ఫీజు వసూలు చేస్తున్నారేతప్ప పార్కింగు ఫీజు చెల్లించిన వాహనాలను పార్కింగు స్థలంలోకి తరలించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని


మంత్రాలయంలో సెంట్రల్ డివైడరుకు ఇరువైపులా వాహనాల పార్కింగుతో ఇబ్బందికరంగా ప్రధానరోడ్డు

చెప్పవచ్చు. దీనిపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ట్రాఫిక్ సమస్యపై అవసరమైన చర్యలు చేపట్టగలిగితే దూరప్రాంత ప్రయాణీకులకేగాక స్థానిక ప్రజలకు, వ్యాపార సంస్థలకు పాదాచారులుగా వచ్చే భక్తులకు మేలు చేసినవారని చెప్పవచ్చు. జిల్లా అధికారులు ఈ సమస్యపై ఎలా స్పందిస్తారన్నది వేచిచూడాలి మరి.

# మంచి చేసే నాయకుడు బుడ్డాను గెలిపించండి : బుడ్డా శైలజ


బుడ్డా శైలజ సమక్షంలో టిడిపిలో చేరుతున్న రిటైర్డ్ తహశీల్దార్ రామకృష్ణ

-టిడిపిలో చేరిన రిటైర్డ్ తహశీల్దార్ రామకృష్ణ, వాలంటీర్ ఆంజనేయులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:**

శ్రీశైలం నియోజకవర్గం సంక్షేమాభివృద్ధే ధ్యేయంగా , నియోజకవర్గ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి అందరికి మంచిచేసే నాయకుడు, నిరంతరం ప్రజల కోసం పరితపించే శ్రీశైలం నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని బుడ్డా సతీమణి బుడ్డా శైలజ కోరారు. సోమవారం పట్టణంలోని తోటగేరికి చెందిన రిటైర్డ్ తహశీల్దార్ రామకృష్ణ, వాలంటీర్ ఆంజనేయులు పార్టీలో చేరగా టిడిపి కండవాలతో శైలజ సాదరంగా ఆహ్వానించారు. అలాగే 3వ వార్డులో కౌన్సిలర్ మీర్ యునూస్ ఆధ్వర్యంలో ముస్లీం మహిళల ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేయగా శైలజ హాజరైన అనంతరం బుడ్డాను గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ సూపర్‌సిక్స్ పథకాలతో మహిళలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. బాబు ష్యూరిటీ భవిషత్ గ్యారెంటీ పథకాలతో రాష్ట్ర ప్రజల భవిషత్ మారి మేలు చేకూరుతుందని అన్నారు. నియోజకవర్గానికి మేలు చేసి నిరంతరం ప్రజల కోసం పరితపిస్తు అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సుకోసం కృషి చేసే ప్రజా సేవకుడు బుడ్డా రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. వైసిపి అరాచ పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడాలంటే టిడిపి గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డికి, ఎంపి అభ్యర్థి బైరెడ్డి శబరికి ఓటువేసి వేయించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


ముస్లీం మహిళల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న బుడ్డా శైలజ

# ఉపాధి పనులను పరిశీలించిన అంబుడ్స్ అధికారి

**మహానంది, మేజర్‌న్యూస్ :**

మహానంది మండలంలోని గోపవరం గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను నంద్యాల అంబుడ్స్ అధికారి డా.ఆర్. సురేంద్రకుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీలు తమకు పనిముట్ల కొరత ఉందని వాటిని పరిష్కరించాలని వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ఉద్దేశం ప్రతి కుటుంబానికి 100 రోజుల పనిదినాలను కల్పిస్తూ ప్రస్తుతం పెంచిన రూ.300 వేతనం అందే విధంగా అధికారులు పనులను చూపించాలని తెలిపారు. వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నందున ఉపాధి కూలీలకు మంచినీరు, టెంటు, మెడికల్ కిట్లు పని ప్రదేశాల్లో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఉపాధి హామీ పథకంను అమలు చేయాలని మండల సిబ్బందికి సూచించారు. వీరి వెంట ఏపీఓ మనోహర్, ఈసి రామేశ్వర్‌రెడ్డి, టిఏ మోహన్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న అంబుడ్స్ అధికారి

# శ్రీశైలం నియోజకవర్గ కుటుంబ సభ్యులు శిల్పాను గెలిపించండి

**– శిల్పా సతీమణి భాగ్యలక్ష్మి, కోడలు మాన్విత**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:**
శ్రీశైలం నియోజకవర్గ ప్రజల కుటుంబ సభ్యుల్లో ఒకరు, కుటుంబ సభ్యుల సంక్షేమాభివృద్ధి కోసం నిరంతరం పరితపిస్తు రాజకీయ నాయకుడిగా కాకుండా ప్రజా సేవకుడిగా ప్రతి కుటుంబానికి అండగా నిలిచిన శ్రీశైలం నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డిని మరోసా సారి గెలిపించాలని శిల్పా సతీమణి భాగ్యలక్ష్మి, కోడలు మాన్వితలు కోరారు. సోమవారం పట్టణంలోని 55వ బూత్‌కన్వీనర్ మొల్లా మహ్మద్ రఫి, కౌన్సిలర్ విజయ్ చౌదరి, రాజగోపాల్, పువ్వాడి భాస్కర్, హబివుల్లా, సయ్యద్ మీర్‌ల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి, మాన్వితలు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి ప్రతి ఒక్కరికి అండగా నిలిచి అనేక సేవా కార్యక్రమలు చేసి ప్రజా సేవకుడిగా ప్రజల గుండెల్లో



**శిల్పాను గెలిపించాలంటూ ప్రచారం నిర్వహిస్తున్న శిల్పా సతీమణి భాగ్యలక్ష్మి**



**మామ శిల్పాన గెలిపించాలంటూ ప్రచారం నిర్వహిస్తున్న శిల్పా కోడలు మాన్విత**

ముద్రవేసుకున్నారని అన్నారు. కులమతాలకు , పార్టీలకు అతీతంగా సేవా కార్యక్రమాలు చేసి నియోజవర్గంలో రాజకీయ నాయకుడిగా కాకుండా ప్రజా సేవకుడికి అలుపెరగని సేవలందించిన శిల్పాను మరోసారి గెలిపిస్తే మరింత అభివృది చేసి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటారని అన్నారు. వజ్రాయుధం లాంటి ఓటును మంచి చేసే నాయకుడికి వేసి గెలిపించాలని అన్నారు. ప్రతి ఒక్కరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పాను, ఎంపి అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని కోకారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో వైసీపీ నాయకులు ముమ్మరంగా ప్రచారం



**కరపత్రాలను ఇచ్చి ఓటు వేయాలని అడుగుతున్న నాయకులు**

**హొళగుంద,మేజర్‌న్యూస్:**
హొళగుంద మండలం పెద్దగోనేహల్,ఎండిహళ్లి,ఇంగళదహాల్ గ్రామాల్లో సోమవారం వైసీపీ నాయకులు ముమ్మరంగా గడప గడప తిరిగి ప్రచారం చేశారు.ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షిని గెలిపించాలని సోదరుడు శ్రీరాములు,నాయకులు ప్రహ్లదరెడ్డి,వెంకటరెడ్డి ,హెబ్బటం భాస్కర్‌రెడ్డి గ్రామాల్లో గడప గడప తిరిగి పార్టీ కరపత్రాలను ఇచ్చి ఫ్యాన్ గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి విరుపాక్షిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందించిన పథకాలకు ప్రజలు జగన్‌ను మరచిపోలేదన్నారు.ఈ సారీ మళ్లీ వైసీపీ ప్రభుత్వం అధికారంలొకి రావడం ఖాయమని,ఎమ్మెల్యేగా అన్నను గెలిపించండి గ్రామాలను తప్పక అభివృద్ధి చేస్తాడని భరోసా ఇచ్చారు.ఈ కార్యాక్రమంలో నాయకులు వెంకోబ,ఆనందగిరి కార్యాకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీదే విజయం..చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయం

★ ఊపందుకున్న టీడీపీ ప్రచారం



**హొళగుందలో ప్రచారం చేస్తూ విక్టరి గుర్తును చూపిస్తున్న నాయకులు**

**హొళగుంద,మేజర్‌న్యూస్:**
ఈ సారీ జరిగే ఎన్నికల్లో టీడీపీదే విజయమని..రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబు నాయుడు అవ్వడం ఖాయమని కన్వీనర్ తిప్పయ్య,ముస్లీం మైనార్టి నాయకుడు మహమ్మద్ ఆదాం ధీమా వ్యక్తం చేశారు.సోమవారం స్థానిక ఈబీసీ కాలనిలో పార్టీ నాయకులు,కార్యాకర్తలు భారీ సంఖ్యలో హజర్ కావడంతో ప్రచారం ఊపందుకుంది. ఇంటింటా తిరిగి ఎంపీ అభ్యర్థి నాగరాజు,ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్రగౌడను గెలిపించాలని ప్రచారం చేశారు.సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని చెప్పారు. పలు వీధుల్లో తిరిగి ముమ్మరంగా ప్రచారం చేశారు.ఈ కార్యాక్రమంలో నాయకులు గాళి వీరభద్రగౌడ,వీరనగౌడ,బసవ,ఎర్రిస్వామి,సాయిబేశ్,తిక్కస్వామి,ఉమేశ్, చంద్ర,బీజేపీ నాయకులు చిదానంద,ఏఈఎన్‌ప్రసాద్,మహేశ్,ఉలిగెన్న,జనసేనా పార్టీ నాయకులు,కార్యాకర్తలు పాల్గొన్నారు.

# రెండు పంటలకు సాగునీరు అందిస్తాం : బుడ్డా

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**
తెలుగుగంగ, కెసి కెనాల్ కింద రైతాంగానికి రెండు పంటలకు సాగునీరు అందిస్తామని శ్రీశైలం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. సోమవారం నారాయణాపురం, పెద్దదేవలాపురం, భోజనం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి రైతాంగం ఎదుర్కొంటున్న ఏ సమస్యను పట్టించుకోలేదని అన్నారు. తెలుగుగంగ లైనింగ్ పనుల పేరుతో గత మూడేళ్లుగా రెండవ పంటకు సాగునీరు ఇవ్వలేకపోయారని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కేవలం 3 టిఎంసిల నీరు వెలుగోడు రిజర్వాయర్ ఉన్నప్పుడే రెండవ పంటకు సాగునీరును అందించామని పేర్కొన్నారు. అయితే ఈ ఏడాది రబిలో వెలుగోడు రిజర్వాయర్‌లో 4 టిఎంసిల నీరు ఉన్నప్పటికీ రెండవ పంటకు సాగునీరు ఇవ్వలేదని అన్నారు. దీంతో రైతాంగం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎందుకంటే రబీలోనే రైతాంగం సాగు చేసే వరి పంటకు అధిక దిగుబడులు వచ్చి రైతాంగం ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఉందన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే ఒక ఎకరా పంట ఎండకుండా చూస్తానని అన్నారు. భోజనం గ్రామానికి కెసి కెనాల్ ద్వారా సాగునీరు రావాలంటే తమ సొంత గ్రామమైన వేల్పనూరును దాటుకుని రావాలని అన్నారు. అయితే భోజనం గ్రామానికి సాగునీరు ఇవ్వడానికి అవసరమైతే తమ గ్రామ రైతులను ఒప్పించి సాగునీరు అందిస్తామని అన్నారు. అంతేకాక చంద్రబాబు నాయుడు



**సమావేశంలో మాట్లాడుతున్న బుడ్డా రాజశేఖర్‌రెడ్డి**

అధికారంలోకి వస్తే వృద్ధులకు, వితంతువులకు రూ.4 వేల పింఛన్, దివ్యాంగులకు రూ.6 వేలు పింఛన్ ఇస్తామని తెలిపారని అన్నారు. అయితే జగన్మోహన్‌రెడ్డి వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు పింఛన్ కేవలం రూ.3500లు పింఛన్ మాత్రమే ఇస్తున్నట్లు ప్రకటించడం జరిగిందన్నారు.

అంతేకాక పెరిగిన రూ.500 పింఛన్‌ను 2028వ సంవత్సరంలో రూ.250లు, 2029 సంవత్సంలో రూ.250లు పెంచేందుకు మేనిఫెస్టోలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. చంద్రబాబు ఏప్రిల్ నెల నుంచి రూ.4 వేల పింఛన్ ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శశాంక్‌రెడ్డి, బన్నూరు రామలింగారెడ్డి, కంచెర్ల సురేష్‌రెడ్డి, కంచెర్ల మనోహర్ చౌదరి, నానుగొండ కృష్ణారెడ్డి, డిష్ రామలింగం, బొల్లవరం మల్లేశ్వర్‌రెడ్డి, శివప్రసాద్, కృష్ణా నాయక్, తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# మరోసారి ఆదరించండి : ఎమ్మెల్యే తోగూర్ అర్థర్



**ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తోగూర్ ఆర్థర్**

**నందికోట్కురు, మేజర్‌న్యూస్ :**
ఎమ్మెల్యేగా తాను ప్రజలకు మంచి చేసి ఉంటే తనను మరోసారి ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని నందికోట్కూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోగూర్ ఆర్థర్ అన్నారు. సోమవారం నందికోట్కూరు పట్టణంలోని మారుతి నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ప్రజాసేవకుడిని ప్రజల కోసమే నా జీవితం అంకితం అని అన్నారు. వారి ప్రశాంత జీవనం కోసం ఎన్ని అవాంతరాలైన అధిగమించేందుకు సిద్ధం అణి అన్నారు. భగవంతుని ఆశీస్సులు ప్రజలు న్యాయం పక్షానా మొగ్గు చూపితే మరోసారి ఎమ్మెల్యేగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టి అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ అవుతుందని, అలాగే రాష్ట్రానికి పది సంవత్సరాల పాటు ప్రత్యేక హోదా వస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో తొమ్మిది గ్యారెంటీలు అమలు చేస్తుందని తెలియజేశారు. దేశంలో మరియు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టి అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి మరియు దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నియంత పాలన చేస్తున్నాయన్నారు. మే 13వ తేదిన మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉండవల్లి ధర్మారెడ్డి, కాంగ్రెస్ పార్టి నాయకులు షరీఫ్, మహబూబ్‌బాషా, జూపాడుబంగ్లా షాజాహాన్, తమ్మడపల్లె ప్రాన్సిస్ ఈనాయతుల్లా, సీతారాముడు, భాస్కర్, సుధాకర్, కాటెపోగు ఏసేపు తదితరులు పాల్గొన్నారు.

## ఏ.కోడూరు సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు

**– సమయపాలన పాటించకపోవడంతోఎంపీడీవో ఆగ్రహం**

**– సచివాలయ హెల్త్ సిబ్బంది సమయపాలనపై దృష్టి సారించాలి ప్రజల వినతి**



**బండిఆత్మకూరు మండల ఎంపీడీవో విజయరావు**

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :-**
సమయపాలన పాటించని సిబ్బందిపై బండిఆత్మకూరు మండల ఎంపీడీవో విజయరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని ఏ.కోడూరు గ్రామానికి చెందిన సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో షోకాజ్ నోటీసులు ఇచ్చారు. సోమవారం ఉదయం సమయం 10:30 గంటలు అవుతున్నాఒక్కరు కూడా సచివాలయ సిబ్బంది లేకపోవడం, కార్యాలయం తెరవకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ జగన్, గ్రామ వ్యవసాయ అధికారి కవిత, డిజిటల్ అసిస్టెంట్ విశ్వనాథ్, వెల్ఫేర్ లోకేష్, మహిళా పోలీస్ వెంకటేశ్వరి, ఏఎన్ఎం విజయమ్మకు షోకాజ్ నోటీసులు అందజేశారు. రెండు రోజులుగా వివరణ ఇవ్వాలని ఆదేశించారు. మరోసారి సమయపాలన పాటించకపోతే ఉన్నతాధికారులకు సరెండర్ చేస్తానని హెచ్చరించారు. ఇంతవరకు బాగున్న మండలంలోని పలు గ్రామాల సచివాలయాల హెల్త్ సిబ్బందితో పాటు పంచాయితీ కార్యదర్శులు, మహిళా పోలీసులు అందుబాటులో ఉండడం లేదని ప్రజల నుండి విమర్శలు వినపడుతున్నాయి. ముఖ్యంగా సచివాలయ హెల్త్ సిబ్బంది 11 దాటిన తర్వాత గ్రామాలలోకి వస్తున్నారని మండల ఎంపీడీవో పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని రోగులు కోరుతున్నారు.

సూర్య



# నంద్యాల ప్రజలు మంచి చేసే వారిని మరిచిపోరు

**– ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి**

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :**
నంద్యాల ప్రజలు మంచి చేసే వారిని ఎప్పటికీ మరచిపోరని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. సోమవారం 37వ వార్డు నందమూరినగర్ వార్డు ఇన్‌చార్జి యూసఫ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసీపీ నాయకులు, మహిళలు హారతులతో, గజమాలతో ఆయన ఘన స్వాగతం పలికారు. ప్రజలు మాట్లాడుతూ ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి సంక్షేమం, సేవ కార్యక్రమాలు ఎంతో లబ్ధి చేకూరుతాయని సంతోష వ్యక్తం చేశారు. సీఎం జగనన్న ఇచ్చిన సంక్షేమ పథకాలు మా కుటుంబాల్లో వెలుగులను నింపాయన్నారు. మళ్లీ జగనన్న రాష్ట్ర ముఖ్యమంత్రిగా, నంద్యాలకు శిల్పా రవిరెడ్డి ఎమ్మెల్యే కావాలని ఓటు వేస్తామంటూ ప్రజలు తమ అభిప్రాయాన్ని ఎమ్మెల్యేకు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో మహిళలు హారతులతో స్వాగతం పలకడం సంతోషంగా ఉందన్నారు. అలాగే 2019 ఎన్నికలలో జగనన్న ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చారన్నారు. అలాగే 2024 ఎన్నికల్లో గతంలో ఇచ్చిన నెరవేర్చిన హామీలను కొనసాగిస్తూ మ్యానిఫెస్టోలో సంక్షేమం మరింత పెంచుకుంటూ పేదల కుటుంబాలలో వెలుగులు నింపుతున్నారన్నారు. తెలుగుదేశం నాయకులు బూటకాలు, నాటకాలు మొదలు పెట్టారన్నారు. మీ ముందుకు వస్తున్న వారి మోసపు మాటలు నమ్మరాదన్నారు. రెండు సంవత్సరాలు కరోనాలో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే టీడీపీ అభ్యర్థి ఎక్కడికి వెళ్లిపోయారో తెలియదన్నారు. తెలుగుదేశం నాయకులు ప్రజల కష్టాలలో ఉన్నప్పుడు కనపడరని, ఎన్నికలు వచ్చే సమయానికి ప్రజల వద్దకు వచ్చి మాయ మాటలు, అబద్దపు హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారన్నారు. వారికి మరోసారి ఓటుతో బుద్ధితోనే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మంచి చేసిన వైసీపీ ప్రభుత్వానికి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. దేశం సుధాకర్‌రెడ్డి వార్డు వైసీపీ నాయకులు అస్లాం , వసీం, నూర్, మహబూబ్, మహమ్మద్, అబ్బాస్ ఆలీ, కలాం,చంద్రశేఖర్, రాజేష్, చెన్నయ్య, సర్దార్, లింగమయ్య, ఫరీక్ బాష, సుబ్బరాయుడు, నాగరాజు నాయక్, దీపక్ నాయక్, వార్డు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**పొత్తుల కూటమిని మరోసారి చిత్తు చేయండి – నాగిని రవి సింగారెడ్డి**

ఎన్నికల వేళ పొత్తుల కూటమిని మరోసారి చిత్తు చేయండని ఎమ్మెల్యే శిల్పా సతీమణి నాగిని రవి సింగారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఓల్డ్ టౌన్ 4వ వార్డులో కౌన్సిలర్ తబ్రేజ్ ఆధ్వర్యంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాగిని రవి సింగారెడ్డి మాట్లాడుతూ పేదల జీవితాలకు భరోసా కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలన్నారు. సుపరిపాలన అందిస్తున్న జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకోవాలన్నారు. పేదల జీవితాలకు భరోసా కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాసీమ్, హుసేన్‌రెడ్డి, కోల చిన్న రామయ్య, సలాం ఖాన్, గౌండ రసూల్, మాలిక్, వేణుగోపాల్, మెకానిక్ వలి, తిరివీధి సురేష్ , సముద్రాల కుమార్, అక్బర్, ఆలీలు పాల్గొన్నారు.

**మోసపు మాటలతో వస్తున్న టిడిపి నాయకులను నమ్మకండి – శిల్పారెడ్డి**

ప్రజలను మభ్య పెట్టి మోసపు మాటలతో వస్తున్న టిడిపి నాయకులను నమ్మవద్దని ఎమ్మెల్యే సోదరి శిల్పారెడ్డి అన్నారు. సోమవారం 20వ వార్డులో కౌన్సిలర్ మురళి, మానపాటి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారంలో రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, ఎమ్మెల్యే శిల్పా రవి చేపట్టిన అభివృద్ధి సేవా కార్యక్రమాల గురించి వివరించారు. జగనన్న విడుదల చేసిన మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. ఆమె మాట్లాడుతూ నంద్యాల ప్రజలు కష్టాల్లో, ఇబ్బందులలో ఉన్నప్పుడు కనిపించని టీడీపీ నాయకులు ఎన్నికలు రావడంతో మోసపు వాగ్దానాలతో మభ్య పెట్టేందుకు వస్తున్నారన్నారు. బూటకపు మాటలను నమ్మవద్దన్నారు. ఒకసారి అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 5 సంవత్సరాల పదవీ కాలంలో రెండేళ్లు కరోనాతో కోల్పోయామన్నారు. కేవలం 3 సంవత్సరాలలో ఒక వైపు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ మరో వైపు రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. పథకాలకు సంబంధించిన లబ్దిని నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో వేస్తూ ఎక్కడ ఎటువంటి అవినీతికి తావు లేకుండా అందించారన్నారు. మంచి చేసిన ఘనత కేవలం జగనన్నకు మాత్రమే దక్కుతుందన్నారు. 2024 ఎన్నికల మ్యానిఫెస్టోను జగనన్న భగవద్గీత, ఖురాన్, బైబిల్‌ను పవిత్రంగా భావించి వాటిని అమలు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. గతంలో చెప్పిన హామీలన్నింటిని 99 శాతం పూర్తి చేశారన్నారు. సంక్షేమం, అభివృద్ధిని చేసేందుకు విడుదల చేసిన నూతన మ్యానిఫెస్టో పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. మంచి చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలన్నారు. నంద్యాలలో ఎమ్మెల్యే శిల్పా కేవలం మూడు సంవత్సరాల కాలంలో నంద్యాలలో కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. రానున్న కాలంలో మరింత అభివృద్ధి చేపట్టేందుకు నంద్యాల నియోజకవర్గ ప్రజలు శిల్పా రవన్న ను ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామచంద్రుడు, రాజశేఖర్, హుసేనమ్మ, మున్ని, రమణ, లక్ష్మీదేవి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు హారతులిస్తున్న మహిళలు



నాగినిరెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న కౌన్సిలర్ తబ్రేజ్



కూరగాయల వ్యాపారులకు మ్యానిఫెస్టోను వివరిస్తున్న శిల్పారెడ్డి

## మహానంది గ్రామంలో మురికి కాలవలు శుభ్రపరిచిన అధికారులు

**– సూర్య కథనానికి స్పందన**



మురుగు కాలువలను శుభ్రపరుస్తున్న దృశ్యం

మహానంది, మేజర్‌న్యూస్ : 'మహానంది గ్రామంలో పడకేసిన పారిశుద్ధ్యం' అన్న సూర్య కథనానికి అధికారులు స్పందించారు. దేవస్థానం కాలనీలో మురుగు కాలువలను అధికారులు శుభ్రపరిచారు. సోమవారం పంచాయతీ సెక్రటరీ లక్ష్మీప్రసన్న తన సిబ్బందితో కాలువల్లోని పూడికను, అడ్డుపడిన చెత్తా చెదారాన్ని తొలగించి మురుగు నీరు సవ్యంగా వెళ్లేలా కాలువలను శుభ్రం చేశారు.

## ఉద్యోగి మృతితో దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

**మహానంది, మేజర్‌న్యూస్ :**
మహానంది దేవస్థానంలో గుమస్తాగా చేరి పర్యవేక్షకులుగా పదవీ విరమణ పొందిన ప్రాతకోట బాలసుబ్రమణ్యం మృతి చెందడంతో ఆలయ మర్యాదలతో ఆ ఉద్యోగి దహన సంస్కారాలకై రూ. 25 వేలు ఆర్థిక సాయంను అందజేశారు. సోమవారం ఆలయ ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి బాలసుబ్రమణ్యం కుటుంబ సభ్యులకు ఈ సాయంను అందజేశారు. కుటుంబాన్ని పరామర్శించారు. వీరి వెంట ఏఈఓలు మధు, వెంకటేశ్వర్లు, ఉద్యోగ సంఘం అధ్యక్షులు, వేద పండితులు రవిశంకర్ అవధాని, తదితర సిబ్బంది ఉన్నారు.



ఉద్యోగి కుమారుడికి నగదును అందజేస్తున్న దృశ్యం

# పేదల అభివృద్ధికై జగనన్న రావాలి

★భూటకపు కూటమి మాటలు నమ్మద్దు
★రెండు ఓట్లు ఫ్యాన్‌కే వెయ్యండి
★వైకాపా పాలనతోనే సంక్షేమం, అభివృద్ధి
★ఎమ్మిగనూరు ప్రాంతంలో సమస్యలు తీర్చడం నాభాద్యత
★వైకాపా అభ్యర్థి బుట్టా రేణుక



రోడ్డుషోలో బుట్టారేణుక ఫ్యాన్ గుర్తు చూపుతున్న దృశ్యం

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్**
పేద కుటుంబాల అభివృద్ధి పథంలో నడవాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా నిలపాలి ఆ భాద్యత మీరు తీసుకుని మరో 14 రోజులుల్లో జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేసి ఎమ్మిగనూరు నుండి తనను జగనన్నకు కానుకగా పంపాలని ఎమ్మిగనూరు వైకాపా అభ్యర్థి బుట్టా రేణుక పేర్కొన్నారు. సోమవారం ఎమ్మిగనూరు మండలం వెంకటగిరి, పరుమాన్‌దొడ్డి, బనవాసి ఫాం, నక్కలమిట్ట, కోటేకల్లు, దేవబెట్ట, బోడబండ, చెన్నాపురం గ్రామాల్లో రోడ్డుషో నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మిగనూరు ప్రాంతం అభివృద్ధికై పాటుపడతా.. ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి సహకారం ఉన్న నేపద్యంలో ఆయన అనుభవాన్ని తీసుకుని ప్రతి పల్లెను అభివృద్ధి పరచడం జరుగుతుందన్నారు. సమస్యలు పరిష్కారంచూపడం జరుగుతుందన్నారు. గ్రామీణ యువతకు ఉపాధి అందించే అవకాశాలు తీసుకొస్తా అన్నారు. జగనన్న అందించే నవరత్నాలు యధావిధిగా కొనసాగడమే కాక స్కిల్ డెవలప్‌మెంట్ కళాశాలలతో ప్రతి నియోజకవర్గంలో చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటుకు నాంది పలుకుతామన్నారు. తాగునీరు, సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం అని మాటిచ్చారు. ఏళ్ల తరబడిగా పాలన అందించిన బాబు కూటమి నేతలు మాటలు నమ్మకండి గెలిచాక హామీలను మరిచి జన్మభూమి కమిటిలతో దోచుకోవడమే వారి పని అని గుర్తుంచుకోవాలన్నారు. ఇంటివద్దకే పెన్షన ఇంటివద్దకే రేషన్, గ్రామంలోనే సమస్యలు పరిష్కారం అన్ని మీముందు ఉంచిన జగనన్న సురక్షిత పాలన కోరుకొండి మళ్లీ అంతా మంచే జరుగుతుందన్నారు. బిఆర్ బసిరెడ్డి మాట్లాడుతూ మన పల్లెలు బుట్టారేణుకమ్మకు అత్యధిక మెజార్టీ అందించాలన్నారు. వైకాపా పాలనతో పేదలకు అందిన సంక్షేమం ఏ పాలకుడు అందించలేదన్నారు. జగనన్న సంక్షేమం అందిస్తే రాష్ట్రం వెనుజులా, శ్రీలంకలు అవుతాయన్నారు.

ఇప్పుడొచ్చి సూపర్‌సిక్స్ అంటూ సంక్షేమం అందిస్తాం అంటున్నారు అంటే జగనన్న చేసిన సంక్షేమం చాలా మంచిదనే బాబు కూటమి ఒప్పుకున్నట్టే కథా.. అలాంటి పాలన అందించడం బాబుతో కాదన్నారు.. ఎన్నికల్లో గెలవడానికి మాయమాటలతో ప్రజలముందుకు వచ్చె బాబు కూటమిని ఓడించాలన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రి గా ప్రజలకు ఏమి చేశారో చూసి తగిన బుద్ధి చెప్పండి అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మన్న, రవికుమార్ , వెంకటరెడ్డి, లక్ష్మినారాయణ, గొల్లరంగన్న, బోయ అనుమప్ప తదితరులు పాల్గొన్నారు.

**వైకాపాలో చేరిన పరమాన్‌దొడ్డి టిడిపి నేతలు**

వైకాపా అభ్యర్థి బుట్టారేణుక సమక్షంలో మండల వైకాపా అధ్యక్షులు బిఆర్ బసిరెడ్డి ఆద్వర్యంలో పరమాన్దొడ్డి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు సోమవారం వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిలో తెలుగు రామాంజినేయులు, తెలుగు గోవిందు, తెలుగు రంగన్న, తెలుగు అనుమంతు తదితరులు ఉన్నారు.

# వైసీపీ సునామి దాటికి టీడీపీ కూటమి కొట్టుకుపోవటం ఖాయం

- జగన్‌ను ఒంటరిగా ఢీ కొట్టలేని టీడీపీ
- ఇతర రాష్ట్రాలకు జగన్ ఆదర్శం
- నంద్యాల జిల్లాను మోడ్రన్ సిటిగా మారుస్తా
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :**
గత ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ సునామీ దాటికి టీడీపీ కూటమి కొట్టుకుపోయిందని, 2024 ఎన్నికల్లో కొట్టుకుపోవడం ఖాయమని నంద్యాల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బలవంతుడు, ధైర్య వంతుడైన జగన్‌ను ఒంటరిగా ఢీ కొట్టలేని తెలుగుదేశం కూటమితో ఎన్నికలకు వచ్చిందన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలకు జగన్ ఆదర్శంగా నిలిచారన్నారు.

నంద్యాల జిల్లాను మోడ్రన్ సిటిగా మారుస్తానని ప్రకటించారు. సోమవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో, మాటలతో, పొత్తులతో కలిసి ఎన్నికల్లో జగనన్నను ఢీ కొట్టేందుకు వస్తున్నారని, జగన్మోహన్‌రెడ్డి ఎంత బలవంతుడో, ధైర్యవంతుడో ప్రతిపక్ష పార్టీ నాయకులు చెప్పకనే చెబుతున్నారన్నారు. 2024 ఎన్నికల సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జగన్ విడుదల చేసిన మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను వివరించారు. మేనిఫెస్టో విశ్వసనీయతకు, మాట తప్పని మడమ తిప్పని నాయకత్వానికి గొప్ప నమ్మకం లాంటిందన్నారు. 2014 ఎన్నికల్లో టీడీపీ చంద్రబాబు రూపొందించిన మేనిఫెస్టోలోని అంశాలను ఏ ఒక్కటి అమలు చేయక ప్రజలను మోసం చేశారన్నారు. జగనన్న మేనిఫెస్టోను పవిత్రమైన భగవద్గీత, ఖురాన్, బైబిల్‌గా తలచారని అన్నారు. ఇచ్చిన మేనిఫెస్టోలో అమలు చేసి దేశంలోని ఇతర రాష్ట్రాలకు జగనన్న ఆదర్శంగా నిలిచారని అన్నారు. గతంలో మేనిఫెస్టో అంటే ప్రజలు నమ్మేవారు కాదని, నేడు జగనన్న వచ్చిన తర్వాత మేనిఫెస్టోకు ఒక నమ్మకం విశ్వసనీయత లభించిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చామని ధైర్యంగా చెబుతున్నామని, ఇదే ధైర్యం, దమ్ము టీడీపీ నాయకులకు ఉందా అని సూటిగా ప్రశ్నిస్తున్నానని అన్నారు. భవిష్యత్తులో నంద్యాల జిల్లాను మోడ్రన్ సిటీగా మార్చేందుకు రూ.2 వేల కోట్లు పెట్టుబడులు రానున్నాయన్నారు. మధ్య తరగతి, ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఎంజిఐ ప్లాంట్స్ కేటాయింపు, బ్యాంకు రుణాలు, విదేశీ విద్య కోసం రుణాలపై రాయితీ, తదితర లబ్ధి వివరాలు అందించనున్నామన్నారు. 25 వేల లోపు జీతాలు ఉండి ప్రభుత్వ రంగ సంస్థలలో పని చేస్తున్న వారికి ప్రభుత్వ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. నేడు చేపడుతున్న ఎన్నికల ప్రచారంలో తాము 2019 మేనిఫెస్టోను, 2024 మేనిఫెస్టోను ప్రజల వద్దకు తీసుకెళ్తున్నామన్నారు. టీడీపీ కూటమి పార్టీ వారు రూపొందించిన మేనిఫెస్టోను ప్రజల వద్దకు తీసుకెళ్లేందుకు ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యేగా అధికారం చేపట్టిన కాలంలో కేవలం 3 సంవత్సరాల కాలంలో నంద్యాలలో మెడికల్ కళాశాల, మహిళా జూనియర్ కళాశాల, ఐటిఐ కళాశాల, ఏపీ మోడల్ స్కూల్, 8 పార్కులు, అర్బన్ హెల్త్ సెంటర్లు, 5 హైవేలు, 154 కోట్లతో అమృత్ పథకం, కుందూ వెడల్పు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అభివృద్ధి పనులు చేశానని గర్వంగా చెబుతున్నానన్నారు. 21 సంవత్సరాలు అధికారంలో ఉన్న టీడీపీ అభ్యర్థి ఫరూక్ 5 శాఖలకు మంత్రిగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా పని చేశారని అయితే నంద్యాలకు ఏమి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు తాను ఏమి చేశారో, లేదా ఎవరిని అభివృద్ధి చేశారో చెప్పాలని, చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. సాధారణ ఎమ్మెల్యేగా ఉన్న నేను ఇంత మేరా అభివృద్ధి చేశానని, తన సొంత నిధులతో శిల్పా సేవా సమితి ద్వారా వివిధ సేవా కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నామన్నారు. వచ్చే సంవత్సరం నంద్యాలలో నర్సింగ్ కళాశాల, టీడీడీ కళ్యాణ మండపం నిర్మాణం, రూ.100 కోట్లతో జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్ రూ. 174 కోట్లతో గోరుకల్లు నుండి నీటి సరఫరా కోసం అమృత్ పథకం, 11 కోట్లతో ఐటిఐ కళాశాల భవనాల నిర్మాణం కార్యక్రమాలను ప్రారంభించనున్నామన్నారు. తాను చేసింది, చేయబోది ప్రజలకు ధైర్యంగా నమ్మకంగా చెబుతున్నానని, ఫరూక్ చేసింది ఏమిటో చెప్పాలని అన్నారు. అపద్ధపు మాటలు, మెసాలను తాము చెప్పాల్సిన అవసరం లేదన్నారు. తాను 3 సంవత్సరాలలో చేసిన పనిని 21 సంవత్సరాలు అధికారంలో ఉన్న ఫరూక్ ఏమి చేశారో ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డు చైర్మెన్ మహేశ్వర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు జాకీర్ హుస్సేన్, అనీల్ అమృతరాజ్, కౌన్సిలర్ మజీద్, విశ్వనాథ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల నియోజకవర్గ ఎంవీఆర్పీఎస్ యూత్ ఉపాధ్యక్షులుగా బోయ రమేష్



ఎంఆర్పీస్ కండువా కప్పుతున్న దృశ్యం

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :**
నంద్యాల నియోజకవర్గంలో వాల్మీకి యూత్‌ను బలోపేతం చేసేందుకు గోస్పాడుకు చెందిన బోయ రమేష్‌ను నంద్యాల నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులుగా నియమిస్తున్నట్లు నవఎంవీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న తెలిపారు. నంద్యాల స్థానిక మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజాసమితి కార్యాలయంలో బోయ రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న నామీద నమ్మకంతో అప్పగించిన బాధ్యతకు న్యాయం చేస్తానన్నారు. నియోజకవర్గంలో యూత్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

# వైసీపీ నుండి టీడీపీలో చేరిక



వైసీపీ నాయకులను టీడీపీలోకి ఆహ్వానిస్తున్న రఘునాథ్‌రెడ్డి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :**
మంత్రాలయం మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో సుమారు 50 కుటుంబాలు వైసీపీ నుండి టీడీపీలోకి చేరారు. టీడీపీ నాయకుడు, ఎమ్మెల్యే అభ్యర్థి సోదరుడు రాఘునాథ్‌రెడ్డి తనయుడు రాకేష్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి టీడీపీ నాయకులు కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. ముందుగా గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు రఘునాథ్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించుకోవడమే తమ లక్ష్యమన్నారు. అనంతరం రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ, టీడీపీ అధికారంలోకి వస్తే నియోజకవర్గంలో సాగు-తాగునీరు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తామని గ్రామంలోని ప్రజలకు హామీ ఇచ్చారు. అలాగే ఇంటింటికెళ్ళి తమ సోదరుడిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, రవి, రామయ్య, గోవిందు, శంకరయ్య, బీసన్న, రాగన్న, యంకన్న, భీమయ్య, వెంకటేష్, రాగన్న, మహేష్, భీమయ్య పాల్గొన్నారు.

# బివి ఓటమే లక్ష్యంగా ఎర్రకోట పావులు

★ కోరి కొరవి పెట్టుకుంటున్న తమ్ముళ్లు
★ చెన్నకేవవుడి మద్దతు ఉందనే అసత్యప్రచారాలు
★ పల్లెలో మకాం.. బుట్టా గెలుపుకై పట్టు

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్**
ఎన్నికల వేళ కోరి కొరివి తెచ్చుకోవడం అంటే ఇలానే ఉంటుంది .. ఏదో వయస్సు మీద పడింది.. ఓ మూలన ఉంటారు ఎవరేమన్న పట్టించుకోరు అనుకుంటే తెలుగుతమ్ముళ్ల ఆపద్దపు ప్రచారంతో ఎర్రకోట కన్నెర్ర చేశారు.. వైకాపాలో ఉన్న చెన్నకేవవుడి బుజానా జగనన్న బుట్టా గెలుపు బాద్యత పెట్టిన విషయం విధితమే అయినప్పటికి ఎర్రకోట చెన్నకేవవరెడ్డి బివి గెలుపుకు సహకారం అందిస్తున్నారని ఇందులో బాగాంగా ఆయన ఇలాకాలోని నేతలు బివి కూటమిలో చేరుతున్నారనే దుష్ప్రచారం అందుకోవడంతో 56 ఏళ్ల రాజీకీయంతో తన చతురతను చూపిన నేతదగ్గర కుప్పిగంతులు వెయ్యడంతో తన అడ్డాలో ఉన్న ప్రతి పల్లెలో మకాం వేసి జగనన్న ఆశయ సాదనలో మనందరం బుట్టారేణుకమ్మను గెలిపించుకోవాలనే పట్టును నింపుతున్నారు. ఈ కోవలోనే కడిమెట్ల, రాళ్లదొడ్డి గ్రామాల్లో బివికి మద్దతుగా ఉన్న ఈడిగ దుబ్బ ఈరన్న, మాల శేఖర్, దుర్గయ్య, బి కేశన్న, బి తిమ్మప్ప, దస్తగిరి, రంగన్న, రామాంజినేయ, తిమ్మప్ప, మద్దిలేటి, బడేసాబ్, గుంటెప్ప, చంద్రశేఖర్, రంజాన్, పరమేష్, రంగన్న, చిన్న బడేసాబ్ లతో పాటు రెండు గ్రామాల్లో 250 మందిని వైకాపాలో చేర్చుకున్నారు. వైకాపాలోకి కలుపుకుని తన అసలైన రాజకీయాలకు తెరలేపారు.. ఎర్రకోట మేలుకుంటే ఏలా ఉంటుందో తమ్ముళ్లకు రుచి చూయిస్తానంటున్నారు. తాను ఎవరినైతే దూరం పెట్టానో వారు మాత్రమే తెదేపాలోకి చేరుతున్నారే తప్ప తన ఇలాకాలో టిడిపికి ఓటు వేసేవారు లేరంటున్నారు చెన్నకేశవుడు. తెలగుతమ్ముళ్లు మైండ్‌గేమ్‌కు చెక్ పెట్టకుంటే ఎన్నికల నాటికి మరింత రెచ్చిపోతరన్న అనుచరుల మాటలు ఏకీబవించిన ఎర్రకోట తన ఇలాకాలో బుట్టాకు గంపగుత్తగా ఓట్లు పడతాయి.. గెలుపు ఎవరూ ఆపలేరంటున్నారు. ఇన్నిరోజులు ఓ లెక్క ఇప్పటినుండి మరోలెక్క అంటూ ఎర్రకోట కుటుంబం రాజకీయ చదరంగం మొదలెట్టింది.. తమ్ముళ్లు లేపిన ఊహాగానాలకు చెక్ పెడుతున్నారు..



ఎర్రకోట సమక్షంలో బివి అనుచరులు

# బాలనాగిరెడ్డిని గెలిపించండి



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వైసీపీ నాయకులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :**
మే 13న జరిగే ఎన్నికల్లో మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టీటీడీ పాలక మండలి సభ్యులు సీతారామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రామచంద్రనగర్‌లో వైసీపీ మండల అధ్యక్షులు భీమ్‌రెడ్డి, ఇంచార్జీ విశ్వనాథ్‌రెడ్డి, రాఘవరెడ్డి, శీనన్న ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకెళ్ళి సంక్షేమ పథకాలను వివరించి ఎంపిగా బి.వై రామయ్య, ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డిలను ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు సర్పంచు భీమయ్య, మల్లికార్జున, రాఘవేంద్ర, రాఘవేంద్రాచారి, వెంకటేష్ శెట్టి, ముంబాయి శివ, జనార్ధన్ రెడ్డి, రామాంజనేయులు, రాము, తదితరులు పాల్గొన్నారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో వైసీపీ ప్రజలను భయపెడుతోంది

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :**



మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో వైసీపీ ప్రభుత్వం ప్రజలను భయపెడుతోందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మధ్య వివాదాలు సృష్టించి వారి ఆస్తులను కొట్టేసేందుకు కుట్ర జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిఆర్‌ఓలకు సర్వాధికారాలు ఇస్తూ సివిల్ కోర్టులకు వెళ్లకుండా చేయడంతో పాటు వైసీపీ అనుకూలంగా డిఆర్‌ఓలను నియమించుకుని భూములను కొట్టేసేందుకు వైసీపీ నేతలు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను అడ్డం పెట్టుకుని అక్రమాలకు పాల్పడేందుకు చూస్తున్నారని అన్నారు.

## హజ్ యాత్రకు వెళ్లే ముస్లీం సోదరులు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న డా.వెంకటరమణ

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :**

నంద్యాల జిల్లా నుంచి హజ్ యాత్రకు వెళ్లే వారికి మే 1వ తేదీ నుంచి వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాక్సినేషన్ ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో పని చేస్తున్న వైద్యాధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. వేసవి కాలంలో వడగాల్పుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. 5 సంవత్సరాల పిల్లలకు అందించే టీకాల గురించి విశ్లేషిస్తూ వ్యాక్సినేషన్ వివరాలను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని అన్నారు. గర్భవతులను గుర్తించి వారికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న లక్ష్మి, డా.జగదీష్ చంద్రారెడ్డి, డా.సునీతా, డా.శ్రీజా, తదితరులు పాల్గొన్నారు.

## శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో సర్టిఫికేషన్ ప్రోగ్రాం ప్రారంభం



చాట్ జిపిటి గురించి వివరిస్తున్న దృశ్యం

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :**

నంద్యాల పట్టణ శివారులో ఉన్న శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంసిఏ విభాగం ఆధ్వర్యంలో చాట్ జిపిటి ప్రాంప్ట్ ఇంజనీరింగ్ అనే అంశంపై సర్టిఫికేషన్ కార్యక్రమం ప్రారంభమైందని కళాశాల ప్రిన్సిపల్ డా.ఎంవి సుబ్రమణ్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన డ్రెయిన్ ఓ విజన్ అనే ప్రముఖ ట్రైనీ సంస్థ అనుబంధంతో ఈ కార్యక్రమాన్ని వారం రోజుల పాటు నిర్వహిస్తున్నామని అన్నారు. అదే విధంగా ట్రైనింగ్ వ్యాఖ్యాత పవన్ మాట్లాడుతూ ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ రంగంలో చాట్ జిపిటి ప్రాంప్ట్ ఇంజనీరింగ్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కీర్తి కుమార్, డా.ఫారుక్, జితేంద్రా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సత్కారం

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :**

స్థానిక పట్టణంలోని శాఖా గ్రంథాలయం నందు లైబ్రరీయన్ సుమలత ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన మండల టాపర్స్ సాయిచరణ్ 593, నితన్ 592 మార్కులు సాధించారని, వీరికి మెమొంటోలను ఇచ్చి ఘనంగా సత్కరించారు. వెలుగోడు జిల్లా పరిషత్ హైస్కూల్ అధ్యాపకులు వీరికి బహుమతిగా పారితోషికాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ రామకృష్ణ, రవి, పార్థసారథిరెడ్డి, మరియు అధ్యాపకులు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.



ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతో అధ్యాపకులు, లైబ్రరియన్

## టీడీపీ అధికారంలోకి వస్తే

# దివ్యాంగులకు రూ. 6వేలు పింఛన్ అందిస్తాం

**– టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి**

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్:**

టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే దివ్యాంగులకు రూ. 6వేలు పింఛన్ అందిస్తామని, ఈ హామీ నారాచంద్రబాబు నాయుడు ఇచ్చాడని తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో టీడీపీ కార్యాలయంలో సోమవారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని వికలాంగుల సంక్షేమ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కలిసింది. జేఏసి అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో పాల్గొని టీడీపీకి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వం కేవలం వికలాంగులకు రూ. 3వేలు పింఛన్ ఇస్తూ, వికలాంగులకు సంబంధించి సామాజిక సంక్షేమ ఫలాలను దూరం చేసిందని, తగిన నిధులు కేటాయించకుండా వికలాంగుల సంక్షేమ శాఖ కార్పొరేషన్ నిర్వీర్యం చేసిందన్నారు. టీడీపీ అధినేత నారాచంద్రబాబు నాయుడు ఈ ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రాగానే రూ. 6వేలు పింఛన్ పెంచుతామని హామీ ఇచ్చారని, అందుకే టీడీపీకి మద్దతు తెలుపుతూ, ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ, వికలాంగుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు విశ్వనాథ్, వెంకటేష్, నరసింహులు, భీమేష్, మహిళా నాయకురాలు రాములక్క, హనుమేష్, ఎర్రిస్వామి, బసవరాజు, నాగమద్దమ్మ, లక్ష్మి, పార్వతి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



రాఘవేంద్రరెడ్డిని కలిసిన వికలాంగులు

# గత ఐదేళ్ళుగా నష్టపోతున్న రైతు : బీసీ ఇందిరమ్మ



బీసీ ఇందిరమ్మకు స్వాగతం పలుకుతున్న మహిళలు

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**

గత ఐదేళ్లుగా రైతులు నష్టపోతూనే ఉన్నారని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరమ్మ అన్నారు. ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా కోవెలకుంట్ల మండలం గుంజలపాడు గ్రామంలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమెను మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలుగా గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతూ ఉన్నారని రైతులకు సాగునీరు సరైన సమయానికి అందివ్వక వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్నదాత పథకం ద్వార రాష్ట్రంలోని ప్రతి రైతుకు 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. యువగళం పథకం ద్వార 20లక్షల నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంతోపాటు నిరుద్యోగులకు 3వేల రూపాయల నిరుద్యోగ భృతి అందిస్తామని ఆమె తెలిపారు.

# బనగానపల్లెలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

**బనగానపల్లెరూరల్,న్యూస్ః**

బనగానపల్లె శాసన సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గూటం బాల పుల్లయ్య యాదవ్ సోమవారంనాడు ప్రచారం చేపట్టారు. బనగానపల్లె పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఆయన ప్రచారం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకే ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టికేట్ పొందడానికి తానెంతో కష్టపడ్డానని నమ్ముకున్న వారే టికేట్ రాకుండా అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ఇబ్బందులు గురి చేసినా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనపై నమ్మకం ఉంచి తనకు బీ ఫాంను అందజేసి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించిందని అందుకు నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి లక్ష్మి నరసింహ యాదవ్ , రాష్ట్ర అద్యక్షురాలు శ్రీమతి శర్మిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి

# చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం : ఐ.వి. పక్కీరారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**

మండల కేంద్రమైన కొలిమిగుండ్లలో సోమవారంనాడు బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా ఐ.వి పక్కీరారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది.



సూపర్6 కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత రాష్ట్ర ప్రజలకు రాక్షస పాలన నుండి మరో 15 రోజుల్లో విముక్తి లభిస్తుందని తెలిపారు. వైసీపీ నాయకుల ఐదేళ్ల విధ్వంసక పాలనలో రాష్ట్రాన్ని అన్ని విధాల నాశనం చేశారని ఎస్సీ, ఎస్టీలకు చెందిన 28 పథకాలు బీసీలకు చెందిన 30 పథకాలను మైనార్టీలకు చెందిన 11 పథకాలను రద్దు చేశారన్నారు. జగన్ రెడ్డికి ఓటు వేయవద్దని రక్తం పంచుకొని పుట్టిన సొంత చెల్లెలు చెబుతున్నారని తాడేపల్లి ప్యాలెస్ నుంచే కాదు ఈ రాష్ట్రం నుంచి కూడా తరిమికొట్టే రోజులు దగ్గర్లో ఉన్నాయని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలని అప్పుడు సూపర్ 6 పథకాలతో ప్రజా సంక్షేమానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందని తెలిపారు. కాలనీలో పర్యటించి సూపర్ 6 పథకాలను తెలిపే కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ మూలే రామేశ్వర రెడ్డి, బిజ్జం భాస్కర్ రెడ్డి, వెంకటయ్య, శ్రీను, డ్రైవర్, సుబ్బయ్య , టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనాల్గొన్నారు.

# కష్టపడే రైతులను ఆదుకునే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి


ప్రచారం నిర్వహిస్తున్న బి.సి.ఇందిరమ్మ

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :**
కష్టపడే రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి ఆదుకునే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని బనగానపల్లె టీడీపీ అభ్యర్థి సతీమణి బి.సి.ఇందిరమ్మ అన్నారు. మండలంలోని గుంజలపాడు గ్రామంలో ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్లుగా రైతన్నలకు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతుంటే అసమర్థ వైసీపీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందన్నారు. రైతులకు సాగుకు సరైన సమయానికి నీళ్లు అందివ్వక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అందుకే రైతులకు మేలు చేసే టీడీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలంటే సైకిల్ గుర్తుకే ఓటు వెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుందాం

– ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి విస్తృత ప్రచారం

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :**
సంక్షేమ పథకాల రథసారధి అయిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని ఎర్రమటం, ముసలిమడుగు, గుమ్మడాపురం, శింగరాజుపల్లి, శివపురం, లింగాపురం, గోకవరం, ఎదురుపాడు, కొక్కెరంచ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం ఐదేళ్లలో అమలు చేసిన పథకాలను ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్య నేతలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. అత్యధిక మెజార్టీతో ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్ దారాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ప్రభుత్వం గ్రామ వాలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే పథకాలను తెచ్చిన ప్రభుత్వం వైఎస్సార్ ప్రభుత్వమని కొనియాడారు. రైతన్నల కోసం గ్రామ సచివాలయంలోనే రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల ముందకే పాలన అందించిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని అన్నారు. ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. వైఎస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ఈ పథకాలు కొనసాగుతాయని అన్నారు. ఇవి కాకుండా ఎన్నో


ముసలిమడుగులో ప్రచారం చేస్తున్న ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి

సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిదే అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సోముల సుధాకర్‌రెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, నాంపల్లి సొసైటి చైర్మెన్ గౌరు జనార్ధన్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ నాగలక్ష్మిరెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మెన్ రామసుబ్బారెడ్డి, మహబూబ్‌బాషా, సింగారం రంగ, నారాయణరెడ్డి, గ్రామ సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీని వీడి వైకాపాలో చేరిన కార్యకర్తలు


పార్టీలో చేరిన వారితో చల్లా విఘ్నేశ్వర రెడ్డి

**అవుకుమేజర్,న్యూస్:**
అవుకు మండలం కొండమనాయునిపల్లె గ్రామంలో తెలుగుదేశం పార్టీని వీడి 25కుటుంబాలు సొంత గూటికి చేరారు. వారిని చల్లా విఘ్నేశ్వర రెడ్డి వైకాపా కండువాకప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ వారు ప్రలోభాలకు గురి చేసి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు 2024 ఎన్నికల్లో వై.ఎస్.ఆర్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని బనగానపల్లె నియోజకవర్గ వైకాపా అభ్యర్థి కాటసాని రామిరెడ్డిని, నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన తెలిపారు. అవుకు మండలం కొండమనాయునిపల్లె గ్రామానికి చెందని 25 కుటుంబాలు అవుకు మండలం ఎంపిపి చల్లా రాజశేఖర్ రెడ్డి, చల్లా సూర్యప్రకాష్ రెడ్డి, చల్లా విఘ్నేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీని వీడి వై.ఎస్.ఆర్ పార్టీలో చేరారు. మే 13న జరగబోయే ఎన్నికల పోలింగ్ రోజున పెద్ద సంఖ్యలో ఓటర్లు పాల్గొని బనగానపల్లె వైకాపా అభ్యర్థి కాటసాని రామిరెడ్డిని ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించి బనగానపల్లె నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

## వైసీపీని వీడి టీడీపీలో చేరిన

# అవుకు పట్టణానికి చెందిన వైసీపీ నాయకులు

**అవుకుమేజర్,న్యూస్:**
అవుకు పట్టణానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు కొద్ది రోజుల క్రితం వైసీపీని వీడి టీడీపీలో చేరడం జరిగింది. వారికి బిసి జనార్ధన్ రెడ్డి టీడీపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ 6 పథకాలకు ఆకర్షితులై మరియు బనగానపల్లె నియోజకవర్గం అభివృద్ధి చెందాలి అంటే బిసి జనార్ధన్ రెడ్డి వల్లనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


పార్టీలో చేరిన వారితో బిసి జనార్ధన్ రెడ్డి

## టీడీపీ నాయకుల ఇంటింటి ప్రచారం


ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా నాయకులు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :**
మాజీ ఎమ్మెల్యే టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని 107, 109, 110 బూతులలో, గంగాబావి వీధి, నౌమీన్ రసూల్, అమీర్ అలీఖాన్, ఆసార్‌వదీర్, పట్టణ అధ్యుడు ఖలిలుల్లా ఖాన్ ఆధ్వర్యంలో సూపర్‌సిక్స్ పథకాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీశైలం నియోజకవర్గ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డికి, పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచార కార్యక్రమాన్ని తెలుగు తమ్ముళ్లు హుశేన్‌సాహెబ్, సురేష్, గిరిఫజల్, షఫిఉల్లా, పఠాన్, ఆసార్‌పేట మైనారిటీ మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి కూతురు


ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న శ్వేతా రెడ్డి,మహిళ కార్యకర్తలు.

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :**
పట్టణంలోని 101, 102 బూతులలో కాలేజ్ బైపాస్ రోడ్డు, చెంచు కాలనీలలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి కూతురు శ్వేతారెడ్డి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని సోమవారం పార్టీ నాయకులతో నిర్వహించారు. ఈ నెల 13వ తేదిన జరుగబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, వేయించి ఎమ్మెల్యేగా శిల్పా చక్రపాణిరెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి టీడీపీలో చేరిన ఆకుమళ్ల వాసులు


కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే బిసి

**బనగానపల్లెమేజర్,న్యూస్:**
బనగానపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంజామల మండలం ఆకుమళ్ల గ్రామానికి చెందిన కమల్ బాష , అమీర్ బాష , ఖాసీం బాష , హుసేన్ బాష , నాగూర్ బాష , హాజి వలి, మౌలాలి, రవీంద్ర, యూసుఫ్, తిరుపం రెడ్డి, శీను, శివ, కంబయ్య, కంబగిరి రాముడు, టైలర్ సుంకన్న, రవి, సుందరయ్య, శ్రీకాంత్, నాగరాజు, తదితర 25 కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా పాలనపై ప్రజలు తీవ్ర అసంసృప్తితో ఉన్నారని అందుకోసమే ఆ పార్టీని వీడి టీడీపీలోకి వలసలు వస్తున్నారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో ముందుంటుందని తెలిపారు.

## ఉమామహేశ్వరుల పల్లకి సేవ

**బనగానపల్లెరూరల్,న్యూస్:**
యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం నందు సోమవారంనాడు స్వామి వారి పల్లకి సేవకు వైభవంగా నిర్వహించారు. శ్రీ ఉమామహేశ్వరుల ఉత్సవ విగ్రహాలను భక్తిశ్రద్ధలతో అలంకరించి పల్లకి నందు కూర్చొబెట్టి ప్రధాన ఆలయం చుట్టూ పల్లకి సేవను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వర రెడ్డి దంపతులు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.


పల్లకిసేవ దృశ్యం

సూర్య



## వైయస్ జగన్
# శవ రాజకీయాలు చేయడం మానుకో..



- సచివాలయ సిబ్బందితో పెన్షన్ల పంపిణీ చేపట్టాలి
- మండుటెండల్లో వృద్ధులను పెన్షన్ల కోసం ఇబ్బందులు పెడితే సహించం
- టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు



**కోడుమూరు, మేజర్‌న్యూస్:** వైయస్ జగన్మోహన్ రెడ్డి గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో శవ రాజకీయాలు చేశాడని ఇప్పుడు కూడా అదే పద్ధతిని కొనసాగిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని మే 13న తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు. గూడూరులో సోమవారం పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కోడి కత్తి డ్రామా రక్తి కట్టించిన జగన్,ఈ ఎన్నికల్లో గులకరాయి నాటకం తెరపైకి తెచ్చారని ఆయన విమర్శించారు. నాటకాలతో శవ రాజకీయాలు చేస్తూ సొంత చిన్నాయనను చంపిన వారిని పక్కన పెట్టుకొని కుటుంబానికి న్యాయం చేయాలని జగన్ రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తాడని చంద్రబాబు ధ్వజమెత్తారు. ఈ ఐదేళ్ల కాలంలో అభివృద్ధి చేసింది శూన్యమని, రాష్ట్ర ప్రజల సమస్యలు పట్టించుకోకుండా బటన్ నొక్కడం ప్రధానాంశంగా ఐదేళ్ల కాలం గడిచిపోయిందని చంద్రబాబు నాయుడు వ్యంగ్యస్త్రాలు విసిరారు. పెన్షన్ల పేరుతో ఇప్పటికే రాష్ట్రంలో 33 మంది చనిపోయారని ఇవి ప్రభుత్వ హత్యలుగా నమోదు చేసుకోవాలని, పేదవారి ఉసురు వైయస్ జగన్ కు తప్పకుండా తగిలి తీరుతుందని చంద్రబాబు నాయుడు అన్నారు. గతంలోనే పెన్షన్లను సచివాలయ సిబ్బందితో పంపిణీ చేయమని రాష్ట్ర ఎన్నికల అధికారికి తెలిపినప్పటికీ ఫలితం లేకపోయిందని, ఇప్పుడు బ్యాంక్ అకౌంట్లకు జమ చేస్తే మండుటెండల్లో వృద్ధులు మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురై ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, ఎన్నికల రూల్స్ పార్టీలకు అన్నిటికీ ఒకే విధంగా ఉంటుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అధికారులు వైయస్ జగన్ మోచేతి కింద నీళ్లు తాగి రూల్స్ కు విరుద్ధంగా నడుచుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నిటికీ చెక్ పెట్టేందుకే ఎక్కడికి వెళ్లినా ప్రజలు టిడిపికి బ్రహ్మరథం పడుతున్నారని వైయస్ జగన్ సర్దుకోవాల్సిన సమయం దగ్గర పడిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, మాజీ అధ్యక్షుడు బిటి నాయుడు, తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి బస్తిపాడు నాగరాజు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి స్థానిక నాయకులు ఆకెపోగు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరణ



ఉపసంహరణ పత్రాలను అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** 2024సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ మేరకు 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఈ నెల 18వతేదీన నోటిఫికేషన్ జారీ చేసి 25వతేదీ వరకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ చేపట్టారు. అందులో 40మంది అభ్యర్థులు 56నామినేషన్లు దాఖలు చేశారు. వాటికి సంబంధించి 26వతేదీన స్క్రూటీ ప్రక్రియలో 13నామినేషన్లను తిరస్కరించారు. ఈ మేరకు సోమవారం నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమాన్ని చేపట్టగా షేక్ ఇంతియాజ్, అల్లుగుండు సమీనా ఇతియాజ్ అనే ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. అభ్యర్థి ఉపసంహరణ పత్రాలను 137 కర్నూలు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి భార్గవతేజకు అందజేసి ఎన్నికల పోటీ నుంచి తప్పుకున్నారు. ఫలితంగా ఎన్నికల్లో పోటీ చేయబోయే అభ్యర్థుల సంఖ్య 23కు చేరుకుందని రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా
# రాజకీయ పార్టీలు వ్యవహరించాలి

### - ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, ప్రతినిధులతో సమన్వయ సమావేశంలో ఎన్నికల పరిశీలకులు



మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకులు



హాజరైన పార్టీల పరిశీలకులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలన్నీ ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని జిల్లాలోని ఎన్నికల పరిశీలకులు, వ్యయ పరిశీలకులు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ హాలులో నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం, శ్రీశైలం, నందికొట్కూరు, పాణ్యం, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు పంకజ్ కుమార్, ఆళ్లగడ్డ, నంద్యాల, బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు అన్నవి దినేష్ కుమార్, పోలీస్ అబ్జర్వర్ హిమాన్ను శంకర్ త్రివేది, నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎస్.మణికందన్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు జిల్లాలో ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, అభ్యర్థులకు చెందిన ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలలో భారత ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ ఎన్నికల ప్రవర్తన నియమావళికి అనుగుణంగా వ్యవహరించాలని పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. సాధారణ ఎన్నికలు 2024 నియమావళి ప్రకారం ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, సభలు అనుమతులకు ఇతర కార్యకలాపాల కోసం వచ్చే దరఖాస్తులను ఎన్నికల నియమాలకు లోబడితే అనుమతులు మంజూరు చేస్తామన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పటిష్టంగా అమలు చేస్తామన్నారు. ఎన్నికల ఉల్లంఘన ఫిర్యాదు స్వీకరించేందుకు తాము అందుబాటులో ఉంటామని వివరించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయడంతో పాటు లైవ్ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. అలాగే ఎన్నికల ఖర్చుకు సంబంధించి అసెంబ్లీ అభ్యర్థికి రూ.40లక్షలు, పార్లమెంట్ అభ్యర్థికి రూ.95లక్షలు దాటకూడదని ఇందుకు సంబంధించిన అన్ని రకాల రిజిస్ట్రేషన్లు తప్పకుండా మెయింటెన్ చేయాలని వ్యయ పరిశీలకులు వివరించారు. పోటీలో ఉన్న అభ్యర్థులు బ్యాంకు ఖాతాలను నూతనంగా ప్రారంభించి ఆయా ఖాతాల నుండే ఎన్నికల ఖర్చును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో ఏ పార్టీకి కానీ, ఎవరికైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమను నేరుగా సంప్రదించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా.శ్రీనివాసులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు చేపట్టాలని విధి విధానాలు, చేపట్టాల్సిన ఖర్చు వివరాలను క్షుణ్ణంగా అభ్యర్థులకు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సమావేశంలో పోటీలో ఉన్న అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# హిందూ, ముస్లిం బేధం లేకుండా గెలిపించండి

### కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్

**కర్నూలు మేజర్ న్యూస్ ప్రతినిధి :** హిందూ, ముస్లిం అన్న తేడా లేకుండా తనకు ఒక్కసారి ఓటు వేసి గెలిపిం చాలని కర్నూలు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ ప్రజలను కోరారు. నగరంలోని 8వ వార్డు పెద్దపడఖానా, దండగేరి, బేకారకట్ట, గఫార్ వీధిలో ఆయన టి.జి భరత్ భరోసా యాత్ర చేపట్టి ప్రజలను కలిశారు. కర్నూల్లో ఎన్నికలొచ్చాయంటే చాలు కులం, మతం పేరుతో రాజకీయాలు చేయడం అలవాటైపోయిందన్నారు. తమ కుటుంబం 40 ఏళ్లుగా కుల, మత బేధం లేకుండా ప్రజాసేవ చేస్తోందని ఆయన తెలిపారు. కేవలం ప్రజలకు మంచి చేయాలన్న తపనతో తాను రాజకీయాల్లో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఐదేళ్లలో కర్నూలు ఎంతో నష్టపోయిందన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రతి ఒక్కరికీ మేలు జరిగే విధంగా పరిపాలన సాగిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను దగ్గరినుండి చూసి ఆరు గ్యారెంటీలు రూపొందించినట్లు చెప్పారు. ఐదేళ్లలో తన ఆరు గ్యారెంటీలు తప్పకుండా అమలు చేస్తానని చెప్పారు. తెలుగుదేశం పార్టీ ముస్లింల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిందన్నారు. రంజాన్ తోఫాతో పాటు దుల్హన్ పథకాన్ని అందించి ముస్లింలకు మేలు చేసిందని గుర్తు చేశారు. మరోసారి తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ప్రజలకు వీటితో పాటు ఎన్నో మంచి పథకాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పరమేష్, జమాల్, డాక్టర్ శేషన్న, నాగార్జున, మంజు, లక్ష్మీనారాయణ, కస్తూరి వెంకటేశ్వర్లు, అల్లా బకాష్, శేషఫణి, శ్రీకాంత్, అభిలాష్, షబ్బీర్, మంగమ్మ, శ్రీదేవి, సువర్ణ, అమృత, హరి, మహానంది, ఎల్లప్ప, ఎల్లయ్య, శ్రీనివాసులు, కిరణ్, మల్లి, పెద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

# డోన్ చంద్రబాబు సభలో మధు

### - చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందించిన మధు



**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల జిల్లా పర్యటనలో భాగంగా డోన్‌లో పర్యటించిన చంద్రబాబు సభలో నంద్యాల జిల్లా బీజేపీ కో ఆర్డినేటర్ అభిరుచి మధు పాల్గొన్నారు. డోన్‌కు చేరుకున్న చంద్రబాబుకు ఆయన పుష్పగుచ్ఛం అందించారు. చంద్రబాబు బహిరంగ సభ స్టేజ్ మీదకు ఆయనను అధికారికంగా పిలిచారు. అంతకు ముందు ఆయన డోన్ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి, ఆయన సతీమణి కోట్ల సుజాతమ్మ, నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరిని కలిశారు. అనంతరం

# వైసీపీకి 11వవార్డు యూత్ మద్దతు



**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరం 11వార్డు యూత్ జగనన్న చేసిన అభివృద్ధికి, సంక్షేమానికి ఆకర్షితులై సోమవారం బాబుభాయ్ ఆధ్వర్యంలో కర్నూలు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి ఇంతియాజ్ సమక్షంలో వైసీపీలో చేరారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో ఇంతియాజ్ వారికి పార్టీ కండువాలు కప్పి వైసీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ పార్టీలో చేరిన యువత పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఆరీఫ్, షబ్బీర్, ఉమర్‌ఫరూక్, ఇర్ఫాన్, వారి మిత్రబృందం పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.